ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 17TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 344 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 17 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 344 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నాలుగు రోజుల తరవాత లాభాలు

న్యూఢిల్లీ,మార్చి16: ఇరాన్ యుద్ధం కారణంగా వరుసగా నష్టపోతూ వస్తున్న దేశీయ సూచీలు సోమవారం యూటర్న్ తీసుకున్నాయి. ఉదయం నష్టాలతోనే ప్రారంభమైనప్పటికీ మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి వచ్చాయి. ఇంట్రాడే కనిష్ఠంతో పోల్చుకుంటే సెన్సెక్స్ దాదాపు రెండు వేల పాయింట్లు పైకి వచ్చింది. కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం కలిసివచ్చింది. ఇటీవల బాగా నష్టపోయిన మెటల్, ఆటో, బ్యాంకింగ్, ఎఫ్ఎమ్‌సీజీ రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపించారు.

# 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు

- ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక



- తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

హైదరాబాద్,మార్చి16((అక్షరం న్యూస్) ప్రతిపౌరు డు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించి నట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం

➢ మిగతా 2వ పేజిలో..



## లాంఛనంగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు

హైదరాబాద్,మార్చి16(అక్షరం న్యూస్) శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా...

➢ మిగతా 2వ పేజిలో..



## ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

**గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి**

హైదరాబాద్,మార్చి16 (అక్షరం న్యూస్) ఆరు గ్యారంటీలకు చట్టబ ద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచ నుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని

➢ మిగతా 2వ పేజిలో..

## 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బిఎసి సమావేశంలో నిర్ణయం

2



## పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యం.. 5,500కు పైగా విమానాలు రద్దు చేశాం

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**



న్యూఢిల్లీ,మార్చి16 (అక్షరం న్యూస్): ఇజ్రాయెల్ -అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అగ్రరాజ్య స్థావరాలపై దాడుల పేరిట ఈ ప్రాంతంలోని దేశాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి ఇప్పటి వరకు 5,500కు పైగా విమానాలు రద్దయినట్లు పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో వెల్లడించారు. ఇందులో భారత విమానయాన సంస్థలకు చెందిన 4,335, విదేశీ సంస్థలకు చెందిన 1,187 విమానాలు ఉన్నాయని తెలిపారు. పశ్చిమాసియాలో గగనతలం మూసివేతల కారణంగా ఈమేరకు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ప్రస్తుత సంక్షోభ సమయంలో విమానయాన కార్యకలాపాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. పౌర విమానయానశాఖ, డీజీసీఏలు పరిస్థితులను

➢ మిగతా 2వ పేజిలో..

## క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

- అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్
- నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులకు నోటీసులు
- ఏప్రిల్ 30వరకు గడువు
- అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం
- క్యూర్ పరిధిలో హౌసింగ్ పై మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్,మార్చి16 (అక్షరం న్యూస్) హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,

➢ మిగతా 2వ పేజిలో..

# కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

- కరోనా కష్టాలపై రాసిన అనిమేషకు గాను అవార్డు ప్రకటన
- సిధారెడ్డికి అవార్డుపై సాహితీవేత్తలు, కెసిఆర్, కెటిఆర్ హర్షం

హైదరాబాద్,మార్చి16 తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 2025 లభించింది. ఆయన కవితా సంపుటి 'అనిమేష' లో కరోనా కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను హృద్యంగా చిత్రీకరించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గా, మంజీరా రచయితల సంఘం ద్వారా తెలుగు సాహిత్యానికి కొత్త ఊపునిచ్చి, తెలంగాణ ఉద్యమానికి తన కవిత్వం ద్వారా గొప్ప సహకారానిచ్చిన ఆయన తెలంగాణ సాహిత్యానికి






గర్వకారణం. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గా పనిచేశారు. తన కలం ద్వారా తెలంగాణ సంస్కృతి, ఆత్మ, జీవన విధానాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణ సాహిత్యానికి అగ్రగామిగా నిలిచారు. ఆయన రచనలు కేవలం కవిత్వం మాత్రమే కాక, తెలంగాణ జీవితం, ప్రజల సమస్యలు, ఉద్యమం వంటి అంశాలను స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. మెదక్ జిల్లా కేంద్రంగా 'మంజీరా రచయితల సంఘం' స్థాపించి, ఎందరో వర్ధమాన కవులను, రచయితలను ప్రోత్సహించారు. సాహిత్యానికి ప్రాంతీయతను అద్దడంలో ఆయనది ప్రత్యేక శైలి. ఈ సంఘం ద్వారా తెలుగు సాహిత్యంలో నూతనవాణి, విభిన్న అభివ్యక్తులు, సామాజిక చైతన్యానికి వేదికైంది. ఈ సంఘం తెలుగు సాహిత్యానికి కొత్త వన్నె తెచ్చి, యువ రచయితలకు ప్రేరణనిస్తూ, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను

➢ మిగతా 2వ పేజిలో..

# 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు

➢ మొదటి పేజీ తరువాయి

దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్‌ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నామని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్‌ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం. 23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

తన సృజనాత్మక రచనల ద్వారా చాటుతూ తెలంగాణ ఉద్యమానికి గొప్ప ఊపునిచ్చింది. ఈ అవార్డు తెచ్చిపెట్టిన 'అనిమేష' కవితా సంపుటి కేవలం అక్షరాల కూర్పు కాదు అది ఒక కాలానికి దర్పణం. ప్రపంచాన్ని వణికించిన కరోనా కాలంలోని సామాజిక పరిస్థితులు, మానవ సంబంధాలు, వలస కూలీల కష్టాలు, ఒంటరితనాన్ని ఈ సంపుటిలో కళ్లకు కట్టారు. 'అనిమేష'లో కరోనా సమయంలో ప్రపంచం ఎదుర్కొన్న సామాజిక, ఆర్థిక, మానవ సంబంధ సమస్యలను నందిని సిధారెడ్డి హృద్యంగా చిత్రీకరించారు. మానవ సంబంధాల విచ్ఛిన్నత, సమాజంలో ఒంటరితనం, ఆందోళన, సామాజిక కలతలను ప్రతిబింబింపజేసే నందిని సిధారెడ్డి కవిత్వం పాఠకులకు ప్రేరణగా నిలుస్తోంది. 'నాగేటి సాల్లళ్ల నా తెలంగాణ' వంటి పాటల ద్వారా తెలంగాణ పల్లె జీవనాన్ని, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలు ప్రజలను ఉర్రూతలూగించడమే కాకుండా, స్వరాష్ట్ర ఆకాంక్షను బలోపేతం చేశాయి. తెలంగాణ స్వతంత్ర రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో నందిని సిధారెడ్డి పాటలు, కవిత్వం ద్వారా ప్రజలను ఆలోచింపజేశారు. ఆయన రచనలు రాష్ట్ర ఉద్యమానికి ఉత్సాహాన్ని నింపాయి. ప్రజల సమస్యలను కవిత్వం ద్వారా తెలియజేయడం, ఉద్యమ కవిగా ప్రజల అభిమానాన్ని

పొందడం ఈ విధంగా తెలంగాణ ఉద్యమంలో నందిని సిధారెడ్డి కీలక పాత్ర పోషించారు. నందిని సిధారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందడం తెలంగాణ సాహిత్యానికి, సమాజానికి, సాంస్కృతికంగా గర్వకారణమని సాహితీ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. ఆయన కృషి, తెలుగు సాహిత్యానికి చేసిన విశిష్టమైన సేవలు గుర్తింపుగా నిలిచాయి. తెలంగాణ ఆత్మ, జీవితం, సంస్కృతిని ప్రపంచానికి చాటిన రచయితగా నందిని సిధారెడ్డి ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని సాహితీ లోకం తెలిపింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత, భాషా సాహిత్యాల వికాసం కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీకి తొలి చైర్మన్‌గా నందిని సిధారెడ్డి సేవలు అందించారు. ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక సాహిత్యం వరకు అనేక పుస్తకాలను ఆయన వెలుగులోకి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా అందించే, అత్యున్నత 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు -2025 ' ఈసారి ప్రముఖ తెలంగాణ కవి, రచయిత, నందిని సిద్దారెడ్డి కి దక్కడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిద్దారెడ్డిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సందర్భంగా ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల విచ్ఛిన్నతలను కవిత్వం ద్వారా హృద్యంగా చిత్రీకరించిన, దీర్ఘ కవితా సంపుటి ' అనిమేష'కు ఈ అవార్డు రావడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ మట్టివాసన తెలిసిన కవిగా, తన సాహిత్యం ద్వారా తెలంగాణ జీవితాన్ని అక్షరబద్ధం చేసిన తెలంగాణ గర్వించదగ్గ కవి, నందిని సిధారెడ్డి అని కొనియాడారు. మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘం ఏర్పాటుచేసి, అన్ని వర్గాల ప్రజా సమస్యలు, సామాజిక సమానత్వం కోసం రచనలు చేస్తూ తమ కలాన్ని, గళాన్ని విప్పారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తన పాట, సాహిత్యం ద్వారా ప్రజలను ఆలోచింపజేస్తూ, ఉద్యమ కవిగా తెలంగాణ ప్రజల అభిమానాన్ని సిధారెడ్డి చూరగొన్నారని పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణకే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి తన తరఫున , పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. నందిని సిధారెడ్డి ఆధునిక తెలుగు కవిత్వంలో ఎన్నో పరిశోధనలు చేసి, తన అమూల్యమైన రచనలతో తెలుగు సాహితీ రంగానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన ఆయన కృషి మరువలేనిదన్నారు. ముఖ్యంగా తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తివంతమైన పాటలతో చాటుతూ, తెలంగాణ ఉద్యమానికి ఒక గొప్ప ఊపునిచ్చిన ప్రజా కవిగా ఆయనను అభివర్ణించారు. సాహిత్య రంగంలో అత్యున్నత పురస్కారమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సిధారెడ్డి గెలుచుకోవడం వారి సాహిత్య ప్రస్థానానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని తన కలం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన ఆయనకు ఈ పురస్కారం దక్కడం సముచితమని అన్నారు.

# హర్మూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు

- ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా
- సంయమనం పాటించాలన్న జపాన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16 హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్థనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మేరిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది. ఇతర ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినట్లు తెలిపింది. అమెరికాతో మరిన్ని చర్చల తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తామని దక్షిణ కొరియా పేర్కొంది. సమగ్ర సమీక్ష తరువాత ఈ విషయంలో ముందడుగు వేస్తామని వెల్లడించింది.బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్లు తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశంలో మరోసారి ఈ విషయమై చర్చిస్తామని అన్నారు.హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపించాలని పలు దేశాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం అభ్యర్థించిన విషయం తెలిసిందే. తమ పరిధిలోని ప్రాంతాన్ని ఆయా దేశాలు రక్షించుకోవాలని అన్నారు. ఇంధన అవసరాల కోసం హోర్ముజ్ జలసంధిపై అమెరికా అంతగా ఆధారపడలేదని అన్నారు. ఇతర దేశాలకే ఆ అవసరం ఎక్కువని కామెంట్ చేశారు. ఈ సందర్భంగా చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చైనా దిగుమతుల్లో అధిక శాతం హోర్ముజ్ మీదుగానే వెళుతున్నాయని అన్నారు. అయితే, హోర్ముజ్ జలసంధిని తెరిపించే ప్రయత్నాల్లో చైనా భాగం అవుతుందా? లేదా? అనే విషయంపై ఆయన స్పందించేందుకు నిరాకరించారు.

# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

➢ మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతుబంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు. వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

# 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

హైదరాబాద్,మార్చి16 తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమియ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలోగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అ÷-దదెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్దిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యం.. 5,500కు పైగా విమానాలు రద్దు చేశాం

➢ మొదటి పేజీ తరువాయి

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. అవకాశం లభించినప్పుడల్లా విమానాలు నడుపుతున్నాం. ఇలా ఇప్పటివరకు దాదాపు 2.19 లక్షల మందిని చేరవేశాం. ఇప్పటికీ కొన్ని గగనతలాలు మూసిఉన్నాయి. అవి అందుబాటులోకి వచ్చి, సురక్షిత పరిస్థితులు ఏర్పడినప్పుడే విమానాల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకోగలవని ప్రశ్నోత్తరాల సమయంలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానం ఇచ్చారు. గతేడాది డిసెంబరులో ఇండిగో విమానాలు పెద్దసంఖ్యలో రద్దయిన వ్యవహారంలో.. ప్రయాణికులకు ట్రావెల్ కూపన్ల రూపంలో రూ.163.92 కోట్ల మేర పరిహారం ఇప్పటికే అందినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రయాణికులకు మరింత పరిహారం చెల్లించేలా విమానయాన సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.

# లాంఛనంగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

➢ మొదటి పేజీ తరువాయి

వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

# బెంగాల్, కేరళలో బిజెపి తొలి జాబితా విడుదల

మమతపై పోటీకి సువేందును బరిలోకి దింపి బిజెపి

కోల్‌కతా,మార్చి16 పశ్చిమ బెంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన మరుసటి రోజే భాజపా తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్థానమైన భవానీపుర్ నుంచి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారిని బరిలోకి దింపింది. నందిగ్రామ్ నుంచి కూడా ఆయనే పోటీ చేయనున్నారు. కోల్‌కతా నడిబొడ్డున ఉన్న భవానీపుర్ నియోజకవర్గం 2011 నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. మరోవైపు, కేరళ అసెంబ్లీ ఎన్నికలకు కూడా భాజపా 47మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నేమమ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మరో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్‌కు కూడా తొలి జాబితాలో చోటు దక్కింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై పోటీ చేసి ఓడిపోయిన నవ్య హరిదాస్‌ను భాజపా అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపింది.

# ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో భక్తిశ్రద్ధలతో షబ్‌బి ఏబి ఖదర్

- ముస్తాబైన మస్జిదులు
- ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఏర్పాట్లు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 16/అక్షరంన్యూస్: ఆధ్యాత్మికంగా ఎంతో ప్రా ధాన్యం కలిగిన శబ్‌బి ఎబి ఖదర్ పవిత్ర రం జాన్ మాసంలో వచ్చే అత్యంత ముఖ్యమైన రాత్రి ముస్లింలు అత్యంత పవిత్రంగా భా వించేరంజాన్ మాసంలోదీనికిఎంతో ప్రాము ఖ్యతఉంది ఈ పవిత్ర మాసంలో ఒక రాత్రి జాగరణ వెయ్యి మాసాలపుణ్యఫలంతో స మానమని విశ్వసించే ముస్లింలు సోమవా రం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోఎంతోభక్తి శ్రద్ధలతోదీనినిజరుపుకున్నారుపట్టణ కేంద్రం లోనిఅన్నిమస్జిదులను విద్యుత్ దీపాలతో అత్యంతసుందరంగాఅలంకరించారు అం తేగాక మస్జిదులలో ప్రత్యేకంగా ఇఫ్తార్ విం దులనుఏర్పాటుచేశారుముస్లింలకు అ త్యంత పవిత్ర గ్రంథమైనదివ్య ఖురాన్ అవ తరించిన నేటిరాత్రిలో నేదైవదూతలుభూమి పైకి దిగివస్తారనిముస్లింల ప్రగాఢ విశ్వాసం ఆసమయంలో ప్రార్థనలుచేస్తేవెయ్యి రాత్రు ల పుణ్యఫలం లభిస్తుందని దివ్య ఖురాన్ లో పేర్కొనబడింది అందుకే ముస్లిం సోదర సోదరీమణులురాత్రంతామసీదులలోనే కాకుండా తమతమ ఇండ్లలో ప్రత్యేక ప్రార్థ నలుచేస్తూదివ్యఖురాన్ నుపటిస్తూ రాత్రం తా జాగరణ చేశారు పట్టణ కేంద్రంలోని జా మియా మస్జిద్ ఉస్మానియా మస్జిద్ కరీమి యా మస్జిద్ మహమ్మదీయ మస్జిద్ లతో పాటు మదర్సా అబాసియాలోని రఫీయా సుల్తానా మస్జిద్ లలో ముస్లిం సోదరులు ఇషా నమాజ్ తో పాటు తరావీ నమాజ్ అ నంతరంఆయామస్జిదులముస్లింమత పెద్ద లురంజాన్ ప్రత్యేకతనుదివ్యగ్రంథమైన ఖు రాన్ లోని అంశాలను రంజాన్ మాసంలో రోజా ప్రాముఖ్యతను ముస్లింలకు వివరిం చారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం మత పెద్దలతో పాటు పట్టణానికి చెందిన ముస్లిం సోదరు లు యువకులు చిన్నారులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

## బిజెపికి రాజీనామా చేసిన మాజీ ఎంపీపీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 16/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మాజీఎమ్మెల్యే ఏ నుగు రవీందర్ రెడ్డికి అత్యంత సన్నిహితు డుఎల్లారెడ్డి మాజీ ఎంపీపీ బిజెపి నాయకు డు నక్ గంగాధర్ సోమవారంబిజెపికి రాజీ నామా చేశారు ఆయన తన రాజీనామా ప త్రాన్ని జిల్లాబిజెపిఅధ్యక్షుడు నీలంచిన్న రా జులుకు బిజెపి మండల అధ్యక్షుడునర్సింలు కుపంపినట్లు తెలిపారు బిజెపి లోతనకు స హకరించిన నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగాఆయన కృతజ్ఞతలు తెలిపారు తాను వ్యక్తిగత కారణాలతోనేబిజెపికి రాజీ నామా చేస్తున్నట్లు తెలిపారు

## బెల్ట్ షాప్ లను వెంటనే మూసివేయాలి

- ఎక్సైజ్ అధికారులకు వెల్లుట్ల గ్రామస్తుల వి నతిపత్రం అందజేత



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి16/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండలంలోనివె ల్లుట్ల గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని సో మవారం వెల్లుట్ల గ్రామ ప్రజలు ఎక్సైజ్ సి ఐ షకీర్ అహ్మద్ కు వినతిపత్రాన్ని అందచే శారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడి గా మద్యంఅమ్మకాలుచేయటంవల్ల గ్రామం లోనిత్యంగొడవలుజరుగుతున్నాయని బె ల్ట్ షాపుల వల్లయువత పెడదారిన పడి త మవిలువైనజీవితాలనునాశనం చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎక్సైజ్ అధికారులుబెల్ట్ షాప్ నిర్వాహకులపై వెం టనే చర్యలుతీసుకోవాలనికోరారుఈకార్య క్రమంలో వెల్లుట్ల గ్రామస్థులులింగపురం సా యిలు జక్కుల సంతోష్ కుమార్ పోతుగం టిసాయిలుకన్నెబొయిన రాజు బెగరిరవిక్రు ష్ణ గౌతమ్ రమేష్ నాగరాజుతదితరులుపా ల్గొన్నారు

## అదృశ్యమైనవ్యక్తి చెరువులోమృతదేహం లభ్యం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ మార్చ్16/ అక్షరంన్యూస్:

రెండురోజుల క్రితం అదృశ్య మైనవ్యక్తి చెరువులో మృతదేహమై కనిపిం చిన ఘటన సోమవారంఎల్లారెడ్డిపట్టణ కేం ద్రంలోవెలుగుచూసిందిఎల్లారెడ్డి పట్టణఎస్ ఐ బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిమున్సిపల్ పరిధిలోని 11వ వార్డు లింగారెడ్డిపేటకు చెందిన చిట్యాల దుర్గేంద ర్ శనివారం అదృశ్యమయ్యాడు అతని అ న్నపరంధాములుఫిర్యాదుమేరకుఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లోపోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేశారుఈమేరకుపోలీసులుదర్యా ప్తు ప్రారంభించగా సోమవారంఉదయం స్థా నికులు ఎల్లారెడ్డిపెద్ద చెరువులో ఒక మృత దేహం ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమా చారంఅందించారుపోలీసులుఘటన స్థలా నికి చేరుకొని పరిశీలించగా అది దుర్గేంద్ర మృతదేహమనిగుర్తించారుఅనంతరం మృ తదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు దుర్గేందర్ మరణానికి మానసికస్థితిసరిగా లేకపోవడ మే కారణమనిభావిస్తున్నట్లు ఎస్సైతెలిపా రుమృతునికి భార్యఇద్దరుసంతానం ఉన్నా రు దుర్గేంద్ర మృతితో లింగారెడ్డిపేట గ్రామం లో వి షా ద చ ా య ల ు అలుముకున్నాయి



## కార్మికుల నిర్బంధ కాండను వెంటనే ఆపాలి

- సిఐటియుజిల్లాకార్యదర్శి: ముదాం అరుణ్



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/మార్చ్ 16/అక్షరంన్యూస్: కార్మికుల నిర్బం ధ కాండనువెంటనే ఆపాలని సిఐటియుజి ల్లాకార్యదర్శి ముదాం అరుణ్ డిమాండ్ చే శారుఅంగన్వాడి కార్యకర్తలసమస్యలుపరి ష్కరించాలనిసిఐటియుఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికిపిలుపునిస్తేఅర్థ రాత్రి నుండి సిఐటియు జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ తో సహాఅంగన్వాడీ కార్యకర్తల ను జిల్లావ్యాప్తంగాపోలీసులుఅక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనితెలిపారుతెలంగాణరాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినహామీలు అమలు చేయమంటేఅరెస్టులుచేసి కేసులు పెట్టి ఉద్యమాలనుఅణిచివేయాలనిచూ స్తుందనిఅది సరైన పద్ధతికాదని ఉద్యమా న్నిఎంతఅణచివేస్తేఅంతగాతీవ్రతరం అవు తుందని హెచ్చరించారు ముందస్తు అరెస్టు ల పేరిట పోలీస్ స్టేషన్లో పెట్టి సిఐటియు కా ర్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మహిళలనుసైతంఅర్ధరాత్రిసమయంలో లే డీ కానిస్టేబుల్ లేకుండాఇండ్లలోకి చొరబడి అరెస్టులుచేస్తున్నారని మండిపడ్డారు కార్మి కులపై నిర్బంధ కాండను ఆపి వెంటనే అరె స్టు చేసిన వారిని బేషరతుగా విడిచిపెట్టా లని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీ వ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్య క్రమంలో సిఐటియుజిల్లాఉపాధ్యక్షుడు రా జనర్సు సత్యం తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెంలోని ప్యూన్ బస్తీలో గల మస్జిదె సలాం మసీదులో ఘనంగా జరుపుకున్న లైలా తుల్ ఖాదర్ వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/16 మార్చ్/ అక్షరం న్యూస్:

కొత్తగూడెం పట్టణంలో ప్యూన్ బస్తీలో గల మస్జీద్ సలాం మసీదులో లైలతుల్ ఖదర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన మాసం రంజాన్ పండుగ మాసంలో ఖురాన్ అవతరించిన సందర్భంగా మసీదులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో మసీదుకు చేరుకుని ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి అల్లాహ్‌ను ప్రార్థించారు. రాత్రి పొడవునా ప్రార్థనలు, ఖురాన్ పారాయణం మరియు దువాలు నిర్వహించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు.మసీదు కమిటీ సభ్యులు భక్తులకు సదుపాయాలు కల్పించి ఏర్పాట్లు చేశారు. మసీదు కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం గురువులకు సన్మానాలు చేసి ప్రత్యకంగా అభినందించారు.మసీదు కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల ద్వారా చిన్న పిల్లలకు గిఫ్ట్ లు ఇవ్వడం జరిగింది.



## ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు జాతీయ స్థాయి సెమినార్

- కళాశాలప్రిన్సిపల్:డాక్టర్ ఇలక్ష్మీనారాయణ




కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనిప్రభుత్వ డిగ్రీకళాశాలలో మంగ ళవారం (మార్చి 17న) కెమికల్ లైఫ్ సైన్సె స్‌లో వస్తున్న మార్పులు - సవాళ్లు అనే అంశంపై ఒక రోజు జాతీయస్థాయి సెమినా ర్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా ఇ లక్ష్మీనారాయణ సెమినార్ కన్వీనర్ డా బి అరుణ్ కుమార్ సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ ఎదేవసేన ఐఏఎస్ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు రిజిస్ట్రార్ ప్రొ ఫెసర్ ఎం యాదగిరి తదితరులు హాజరు కానున్నారని తెలిపారుఈ సందర్భంగా క న్వీనర్ డాబిఅరుణ్ కుమార్ మాట్లాడుతూ రసాయన జీవశాస్త్ర రంగాలలో వస్తున్న అ త్యాధునిక మార్పులపై విద్యార్థులకు పరి శోధకులకు అవగాహనకల్పించడమే ఈ సె మినార్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు దే శంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 30 మందికి పైగాపరిశోధకులు తమ పరిశో ధనా పత్రాలను ఈ సదస్సులో సమర్పిం చనున్నారనితెలిపారుఈ సెమినార్ ద్వారా విద్యార్థులు సబ్జెక్టుపై లోతైన అవగాహన పెంచుకోవడమే కాకుండా జాతీయ స్థాయి శాస్త్రవేత్తలతో నేరుగా చర్చించే అవకాశం ల భిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బా టనీ విభాగం అధ్యాపకురాలు డా ఎస్ గో దావరితోపాటుఅధ్యాపకబృందంపాల్గొంటా రని విద్యార్థులుపరిశోధకులు అధిక సంఖ్య లో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## త్యాగానికి సమర్పణ భావనకు నిదర్శనమే పొట్టి శ్రీరాములు

- ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు
- ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు
- ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/మార్చి16/ అక్షరంన్యూస్:త్యాగానికి సమ ర్పణ భావనకు నిదర్శనమే పొట్టి శ్రీరాము లు అనితెలుగు జాతి ఐక్యత కోసం ప్రత్యేక రాష్ట్రసాధనకోసం58రోజులపాటు ఆమర ణ నిరాహార దీక్షలు చేపట్టి ప్రాణత్యాగం చే యడం తెలుగుజాతి పట్ల ఉన్న అంకిత భా వానికి నిదర్శనమని ఐవిఎఫ్ సేవాదళ్ రా ష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ఐవిఎఫ్ జిల్లా అ ధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ అన్నారుపొట్టి శ్రీ రాములు125వజయంతిసందర్భంగా నిర్వ హించిన కార్యక్రమంలో ఐవిఎఫ్ ప్రతిని ధులు మాట్లాడుతూ ఆర్యవైశ్య జాతిలో జ న్మించి తెలుగుజాతి ప్రజలకోసం ఆత్మ బలి దానంచేసిన పొట్టి శ్రీరాములుచరిత్రలోనిలి చిపోయారని ఆయనకుఆదర్శంగా తీసుకు ని ఆర్యవైశ్యులందరూ ఐక్యమత్యంతో స మాజంకోసంముందుకువెళ్లాలని అన్నారు ఆర్థికంగావైశ్యసమాజంముందంజలో ఉన్న రాజకీయంగాసమాజంలోవెనుకబడిఉన్నా రని అన్నారు అనంతరం ఆయన విగ్రహాని కిపూలమాలవేసిఘనంగానివాళులుఅర్పిం చారుఈకార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధా న కార్యదర్శి దొంతి సుధాకర్ కోశాధికారి క స్వ వెంకన్న ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ సుద ర్శన్ కోశాధికారి నంగునూరి కాశీనాథం జి ల్లా ఉపాధ్యక్షుడు కొత్త బీమ్ రాజ్ మందు లరామచంద్రంకోవూరీ భూమేష్ పార్శి కృష్ణ మూర్తి సోమిశెట్టి ఆంజనేయులుఐవిఎఫ్ స భ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆశావర్కర్ల సమస్యలనువెంటనే పరిష్క రించాలి

- ఆశావర్కర్లకు 26000 వేతనాన్ని అమలు చేయాలి
- పని భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్లను అందజేయాలి
- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముం దు ఆశ వర్కర్ల ధర్నా



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/మార్చి16/అక్షరం న్యూస్:

ఆశా వర్కర్ల స మస్యలను వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్లకు 26వేలవేతనాన్ని అమలు చేయా లని పని భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫి ట్లనుఅందజేయాలనిసిఐటియు ఆధ్వ ర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు ఆశ వర్కర్లు 48 గంటల ధర్నా కార్యక్రమాన్ని ని ర్వహించారు ఈసందర్భంగా సిఐటియు జి ల్లాకార్యదర్శిముదాంఅరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని వెంటనే వారి న్యా యమైన సమస్యలను పరిష్కరించి 26వేల కనీసవేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు సమాజంలో ఆశావర్కర్ల పాత్ర గణ నీయమైనదని రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల నుపట్టించుకోకపోవడంసిగ్గుచేటనిఅన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి రాకముం దు ఆశావర్కర్లకు కనీస వేతనంఅమలు చే స్తామని పని భద్రత కల్పిస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన తర్వాత కూడా ప్రభుత్వం ఈ హామీలను మర్చిపోయిందని ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వంవెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వానికివ్యతిరేకంగాపెద్దఎత్తు న ఉద్యమాలునిర్వహిస్తామనిహెచ్చరించా రుఈకార్యక్రమంలోఆశావర్కర్ ల జిల్లా అ ధ్యక్ష కార్యదర్శులుఇందిర రాజశ్రీ నాయకు లు మమత లత గీత లావణ్య భాగ్యలక్ష్మి అనిత శశికళ పద్మ ప్రమీల ఎల్లారెడ్డి మండ ల అధ్యక్షురాలు మంజుల సుధారాణి కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

- జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)
- మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్స్, వాటర్ సప్లయ్ సిబ్బంది తో సమావేశమైన మున్సిపల్ చైర్మన్

కరీంనగర్/ జమ్మికుంట /మార్చి 16/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని ఎక్కడా కూడా నీటి కొరత లేకుండా ఏ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. సోమవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్స్ వాటర్ సప్లయ్ సిబ్బందితో సమావేశమైన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృశ్య పట్టణ ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ఉండాలంటే 30వార్డులలో చాలా వరకు నల్ల నీరు వృధాగా పోతున్నాయి కాబట్టి ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమానికి గని






కిరాయిదారు కానీ కలసి నల్ల నీరు వృధాగా పోకుండా దమ్మీలు బిగించుకోవాలని వారికి తెలియపరచాలని సూచించారు. అలాగే అన్ని కాలి ప్లాట్స్ లో నల్ల కలెక్షన్ ఉన్నవి ఆనల్ల నీరు వృధాగా పోతున్నాయి కాబట్టి వాటిని గుర్తించి దమ్మీలు బిగించాలని తెలియజేస్తూ మెర్జ్ విలేజ్ అయినటువంటి కొత్తపల్లి,ధర్మారం, రామన్నపల్లి , ఆబాది జమ్మికుంటలో కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలుపుతూ పట్టణ ప్రజలకు, గృహ యజమానులకు,పురప్రముకులకు,వర్తక వ్యాపారవేత్తలకు చిన్న విన్నపం పట్టణ ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే మీరు కూడా భాగస్వాములై నల్లలకు దమ్మీలు బిగించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని తెలిపిన మున్సిపల్ చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి , ఏఈ వికాస్ ,30వార్డుల వార్డు ఆఫీసర్స్ , వాటర్ సప్లయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా వ్యాయామం పర్యావరణానికి హితం

# చేసేదిగా ఉండాలి.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..



నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించే శారీరక వ్యాయామ కార్యక్రమాలు వాతావరణ మార్పులను తగ్గించడంలోనే కాదు, ప్రజల ఆరోగ్యాన్ని, సమానత్వాన్ని కూడా మెరుగుపరచగలవని తాజా అధ్యయనం తెలియజేస్తోంది. న్యూజిలాండ్‌లోని ాుబఎెశ్రీఖఅ ఖఅఱజవతీంఱ్‌ఎ శీట ుఎష్ట్రఅశీశ్రీశీస్త్రఎ పరిశోధకులు ాష్ట్రఎంఅఝశ్రీ ాూషిఅజఱ్‌ఎ ఖఅ జశ్రీఅఎఓ్‌వ జష్ఠుఅస్త్రవ వీశీసవశ్రీ అనే ఒక కొత్త కాన్సెప్చువల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించారు. ఇది శారీరక వ్యాయామం, వాతావరణ మార్పు సమస్యలను కలిపి పరిష్కరించడానికి ఒక మార్గదర్శకంగా పనిచేస్తుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ మోడల్ వివరాలను చీఛబతీవ ఎఝశ్రీష్ట్ర అనే జర్నల్‌లో ప్రచురించారు. శారీరక వ్యాయామం, వాతావరణ మార్పు అంశాలను వేర్వేరుగా కాకుండా కలిసి పరిష్కరిస్తే, ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి మరింత లాభం కలుగుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ప్రజలను శారీరకంగా చురుకుగా ఉండేలా చేసే ప్రయత్నాలు సరిపోవడం లేదు. ప్రజారోగ్యం, సమాజ లక్ష్యాలు సాధించాలంటే సమన్వయంతో కూడిన చర్యలు అవసరమని మొదటి పరిశోధన పత్రం ద్వారా పరిశోధకులు తెలిపారు.

### వాహనాలపై ఆధారపడడం తగ్గాలి..

ఈ మోడల్ ప్రకారం హీట్‌వేవ్స్, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులు బయటకు వెళ్లి వ్యాయామం చేయడానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో ప్రజలు నడక, సైక్లింగ్ వంటి కార్యకలాపాలు చేయడం తగ్గుతోంది. పరిశోధకుల ప్రకారం నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం వంటివి పెరిగితే వాహనాలపై ఆధారపడటం తగ్గుతుంది. దీంతో కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుంది. మరొక పరిశోధన పత్రం చీఛబతీవ వీవసఱఎఱఅవ జర్నల్‌లో ప్రచురించబడింది. ఇందులో 68 దేశాల డేటాను విశ్లేషించారు. అందులో కనిపించిన విషయం ఏమిటంటే, ధనిక దేశాల్లో ఉన్న సంపన్న పురుషులకు రెక్రియేషనల్ వ్యాయామం చేసే అవకాశాలు ఎక్కువ. పేద దేశాల్లో ఉన్న పేద మహిళలకు ఈ అవకాశాలు చాలా తక్కువ. ఇరువర్గాల మధ్య వ్యత్యాసం సుమారు 40 శాతం వరకు ఉంది. అయితే శారీరక శ్రమతో కూడిన పని మాత్రం పేద వర్గాల్లో ఎక్కువగా కనిపించింది.

### అమలు చాలా తక్కువే..

అలాగే మూడవ పరిశోధన పత్రం కూడా చీఛబతీవ ఎఝశ్రీష్ట్ర లో ప్రచురించబడింది. ఇందులో 200 దేశాల్లో 2004 నుండి 2025 వరకు రూపొందించిన 661 జాతీయ విధానాలను పరిశీలించారు. అందులో ప్రధానంగా తేలింది ఏమిటంటే, చాలా దేశాలు శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించే విధానాలను రూపొందించాయి. కానీ వాటి అమలు చాలా తక్కువగా ఉంది. 661 విధానాల్లో కేవలం 38.7% (256 విధానాలు) మాత్రమే ఆరోగ్యం, విద్య వంటి మూడు లేదా అంతకంటే ఎక్కువ ప్రభుత్వ శాఖలను కలిపి అమలు చేయడానికి చర్యలు తీసుకున్నాయి. అంతేకాకుండా పరిశోధకులు 46 మంది కీలక వ్యక్తులతో (ప్రభుత్వ అధికారులు, అకడమిక్‌లు, పాలసీ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు) ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారి ప్రకారం, శారీరక వ్యాయామానికి రాజకీయ ప్రాధాన్యం తక్కువగా ఉండటం అమలు జరగకపోవడానికి ప్రధాన కారణం. అయితే ఇది నెమ్మదిగా పెరుగుతోందని కూడా వారు చెప్పారు.నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించే విధానాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా వాతావరణ మార్పును తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే ఈ రెండు అంశాలను కలిపి చూడడం భవిష్యత్తులో అత్యంత ముఖ్యమని పరిశోధకులు సూచిస్తున్నారు.

## రాత్రి పూట తినే సమయాన్ని కాస్త మారిస్తే చాలు..

# ఎంతో మేలు జరుగుతుంది.. వెల్లడించిన సైంటిస్టులు..

రక్తపోటు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ప్రస్తుతం చాలా సాధారణ సమస్యలుగా మారాయి. ఔశీతీశ్రీఎ ఎఝశ్రీష్ట్ర ాతీస్త్రుఅఱఓ్‌ఱశీఅ (ఔనూ) ప్రకారం, 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా 30-79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న సుమారు 1.4 బిలియన్ మంది హైపర్‌టెన్షన్ తో బాధపడుతున్నారని వెల్లడైంది. అలాగే 2022లో దాదాపు 830 మిలియన్ మంది డయాబెటిస్ తో జీవిస్తున్నారని తేలింది. కాబట్టి ఈ రెండు సమస్యలను నియంత్రించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఇటీవల చేపట్టిన ఓ కొత్త అధ్యయనం ప్రకారం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తినడం ఆపితే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడే అవకాశం ఉంది. ఈ అధ్యయనం చీశీతీ్ష్ట్రషవర్‌వతీఅ ఖఅఱజవతీంఱ్‌ఎ పరిశోధకులు నిర్వహించి, ాతీవతీఱశీంఎశ్రీవతీశీంఱం, ుష్ట్రతీశీఎఎశీంఱం, ఖఅ ఝంఎబశ్రీఖతీ దీఱశీశ్రీశీస్త్రఎ అనే జర్నల్‌లో ప్రచురించారు.డిన్నర్ సమయం

### కేవలం తినే సమయాన్ని మారిస్తే చాలు..

శరీరం సర్కేడియన్ రిథమ్ అనే సహజ జీవ గడియారాన్ని అనుసరిస్తుంది. ఇది నిద్ర, మెటబాలిజం, గుండె పనితీరు, హార్మోన్ విడుదల వంటి ప్రక్రియలను నియంత్రిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల ఈ వ్యవస్థ దెబ్బతింటుంది. ఎందుకంటే ఆ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకుని మరమ్మత్తు పనులు చేయాలి. కానీ తినడం వల్ల జీర్ణక్రియ కొనసాగుతుంది. దీంతో రక్తపోటు పెరగడం, రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం జరుగుతుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారిని నిద్రకు



మూడు గంటల ముందు తినడం ఆపమని, లైట్లు తగ్గించాలని, రాత్రి 13 నుంచి 16 గంటల వరకు ఉపవాసం ఉండేలా సూచించారు. కేలరీలు తగ్గించకుండా కేవలం తినే సమయాన్ని మార్చడం ద్వారా గుండె, మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా మధ్య వయస్సు, వృద్ధులలో ఇది ఎక్కువ ప్రయోజనం చూపించింది. శరీరంలోని సహజ నిద్ర-జాగరణ రిథమ్‌కు అనుగుణంగా ఉపవాస సమయాన్ని అమలు చేస్తే గుండె, మెటబాలిజం, నిద్ర మధ్య సమన్వయం మెరుగుపడి గుండె ఆరోగ్యం కూడా రక్షించబడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.భోజన సమయాలు

### రక్తపోటు, హార్ట్ రేట్‌లలో మెరుగుదల..

ఈ పరిశోధనలో 36 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న 39 మంది పెద్దలను పాల్గొనేలా చేశారు. వీరికి డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా ఉంది. వీరిని రెండు గ్రూపులుగా విభజించి ఈ పరిశోధనలు చేశారు. ఒక గ్రూపు వారిని రాత్రి 13-16 గంటలు ఉపవాసం ఉండేలా, మరో గ్రూపు వారిని 11-13 గంటలు ఉపవాసం ఉండేలా చూశారు. రెండు గ్రూపుల వారూ నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపి, లైట్లు తగ్గించమని సూచించారు. ఈ పరిశోధనల ప్రకారం వారిలో రాత్రి సమయంలో రక్తపోటు 3.5% వరకు తగ్గింది. అలాగే రాత్రి సమయంలో హార్ట్ రేట్ 5% వరకు తగ్గింది. తద్వారా ఇది గుండెపై ఒత్తిడిని కూడా తగ్గించింది. వీటితో పాటు పరిశోధనల్లో పాల్గొన్న వారిలో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడింది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగింది. రాత్రి సమయంలో కార్టిసాల్ హార్మోన్ తగ్గి మెటబాలిజం సమతుల్యం అయ్యింది.

రాత్రిపూట తేలికైన ఆహారం తినాలి..

పరిశోధకుల ప్రకారం, నిద్రకు అనుగుణంగా ఉపవాస సమయాన్ని పెంచడం అనేది గుండె, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచే సులభమైన జీవనశైలి మార్పుగా ఉపయోగపడుతుంది. ఇక ఈ అధ్యయనంలో 39 మంది మాత్రమే పాల్గొన్నారు. ఇది 7.5 వారాల పాటు మాత్రమే కొనసాగింది. పాల్గొన్నవారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. అందువల్ల మరింత పెద్ద స్థాయి పరిశోధనలు అవసరం. అలాగే షిఫ్ట్‌లో పనిచేసేవారు లేదా తినే అలవాట్ల సమస్యలున్నవారికి ఈ పద్ధతి సరిపోకపోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇక 3 గంటల నియమాన్ని పాటించే విధానాన్ని కూడా నిపుణులు తెలియజేస్తున్నారు. రాత్రి 10 గంటలకు నిద్రపోతే, సాయంత్రం 7 గంటలలోపే భోజనాన్ని తీసుకోవడం పూర్తి చేయాలి. తేలికైన ఆహారం తీసుకోవడం మంచిది.

## వెల్ నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మునిసిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 16/అక్షరంన్యూస్:
వెల్ నెస్ హాస్పిటల్స్ నిజా మాబాద్ బ్రాంచ్ వారిఆధ్వర్యంలోఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్ తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లకు మునిసిపల్ కార్యా లయంలోమర్యాదపూర్వకంగాకలిసిఘనం గా సన్మానించారు హాస్పిటల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ సూచనల మేరకు ఎ ల్లారెడ్డినియోజకవర్గమార్కెటింగ్ మేనేజర్ గాదెరవికుమార్ సోమవారంమున్సిపల్ కా ర్యాలయాన్నిసందర్శించివెల్నెస్ హాస్పిట ల్స్ తరఫున మునిసిపల్ పాలకవర్గానికి శా లువాలతో సన్మానించారుఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూప్రజలకు మెరుగైన వై ద్యసేవలు అందించడంలో ప్రజాప్రతినిధుల సహకారంఎంతో అవసరమనితెలిపారు భ విష్యత్తులోకూడాప్రజారోగ్యానికి సంబంధిం చినకార్యక్రమాలలోసహకరించాలనిఆయ న ఆకాంక్షించారుఈకార్యక్రమంలో మున్సి పల్ కౌన్సిలర్లు సయ్యద్ గఫర్ మంచిర్యా ల మహేశ్వరి విద్యాసాగర్ గాదే తిరుపతి సిద్ది శ్రీధర్ గుప్తా తుమ్మల గాయత్రి శ్యామ్ అట్కారి చంద్రయ్య తదితరులు ఉన్నారు

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ హుండీ లెక్కింపు



కరీంనగర్/ఇల్లందకుంట/మార్చి 16/అక్షరం న్యూస్:
మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు సోమవారం రోజున ఆలయ కార్య నిర్వహణ అధికారి, కంది సుధాకర్ దేవదాయ శాఖ కరీంనగర్ డివిజన్ పరిరక్షకులు పి.సత్యనారాయణ, ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ నెల నుండి అనగా ఆరునెల 10 రోజులకు గాను 13 ,85,202 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం వంశీధర్ చార్యులు మడికొండ నవీన్ కుమార్ శర్మ సిబ్బంది మల్లారెడ్డి సురేందర్రావు ప్రవీణ్ రాజేందర్ టి రాజా రాజేశ్వరి సేవా సమితి సభ్యులు,ధర్మకర్తలు.... పరమేష్, కిరణ్, చిరంజీవి, రామ్ రెడ్డి నగేష్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజేందర్, నారాయణరెడ్డి ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలిఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానంలిఎంపీడీవో



ఓదెల/ పెద్దపల్లి మార్చి16(అక్షరం న్యూస్)
తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ద్వారా 2025-26 ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద జిల్లాలోని అర్హులైన అభ్యర్థుల నుండి వివిధ ఆర్థిక సహాయ పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లేఖా ద్వారా జిల్లా షెడ్యూల్డ్ కులాల వారికి బ్యాంకు అనుసంధానంతో రవాణా రంగం కింద ఈవీ టూ వీలర్ మరియు ఈవీ త్రీ వీలర్ వాహనాలకు, అలాగే వ్యవసాయ పథకాల కింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో అనిల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు వ్యవసాయేతర పథకాలకు 21 నుండి 50 ఏళ్ల వరకు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21 నుండి 60 ఏళ్ల లోపు ఉండాలి.. సోలార్ పంప్ సెట్ల కోసం కనీసం రెండు ఎకరాల భూమి కలిగి ఉండాలి.ఈవీ ద్విచక్ర వాహనాల కోసం జొమాటో, స్విగ్గీ, రాపిడో వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఉంటుందని, వారు సంబంధిత సర్టిఫికేట్లు సమర్పించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మీసేవ ద్వారా పొందిన కుల , ఆదాయ ధృవీకరణ పత్రాలు, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు దివ్యాంగులైతే సదరం సర్టిఫికేట్లతో ఈ నెల 17.03.2026 నుండి 24.03.2026 వరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ాంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ద్వారా లేదా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మండలాలు పరిధిలోని ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని

# ఫోర్ ఇంక్లైన్ ఈద్గాను సందర్శించిన రామగుండం నగర మేయర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లు ప్రార్థన చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని రామగుండం నగరపాలక మేయర్ మహంకాళి స్వామి అధికారులను ఆదేశించారు.లి నగరపాలక సంస్థ పరిధిలోని 4 ఇంక్లైన్ ఈద్గాను ఆయన సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈద్గా వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈద్గా ప్రాంగణంలో శుభ్రత, తాగునీటి సదుపాయం, లైటింగ్, పారిశుధ్య ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.రంజాన్ పవిత్ర మాసం ముస్లిం లకు ఆధ్యాత్మిక





ప్రాముఖ్యత కలిగి ఉందని, ఈ సందర్భంగా వారు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తారని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ మైనార్టీ సోదర సోదరీమణుల అభ్యున్నతికి కట్టుబడి ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అండగా నిలుస్తారని చెప్పారు.అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలోని అన్ని ఈద్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు, మసీదుల కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడా పోటీలు ప్రారంభం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్





రామగుండం పరిసర మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఎన్టీపీసీ సిఎస్ఆర్ విభాగం ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో రామగుండం, కమాన్పూర్, అంతర్గాం మరియు పాలకుర్తి మండలాలకు చెందిన మొత్తం 21 ప్రభుత్వ హైస్కూళ్ల విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ మరియు ఖోఖో వంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం మరియు సమగ్ర అభివృద్ధిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీపీసీ తెలంగాణ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్, హెడ్ ఆఫ్ హెచ్ఆర్ బిజోయ్ కుమార్ సిక్దార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హెచ్ఆర్ ప్రవీన్ కె. చౌధరి హాజరయ్యారు. అదేవిధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ప్రతినిధులు, ఎన్టీపీసీ సిఎస్ఆర్ బృంద సభ్యులు మరియు పాల్గొంటున్న పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు (పీడీలు) కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్య, క్రీడల ద్వారా గ్రామీణ యువత అభివృద్ధికి ఎన్టీపీసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.ఈ గ్రామీణ క్రీడా పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు మంచి వేదికగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు.






## ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలి

- సీఐ ప్రవీణ్ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి మార్చి 16 అక్షరం న్యూస్;

గ్రామీణ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి నేరాలను నివారించేందుకు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో రాంపల్లి గ్రామంలో సైబర్ మోసాలు,రోడ్డు భద్రత , రాష్ ఐ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సీఐ మాట్లాడుతూ ప్రజలు పోలీసులతో సహకరిస్తూ చట్టాలను పాటిస్తే నేరాలను సమర్థవంతంగా తగ్గించవచ్చని తెలిపారు.గ్రామస్థులకు సైబర్ నేరాల నుండి ఎలా జాగ్రత్తపడాలి, అనుమానాస్పద ఫోన్ కాల్స్,ఓటీపీలు, లింకులు ఇతరులతో పంచుకోకూడదని వివరించారు.అదే విధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం,హెల్మెట్ వినియోగం,అతివేగం , నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.గ్రామంలో మద్యపానం నిషేధం అమలు చేయాలని,బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గ్రామ అభివృద్ధి మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని పోలీసులు అభినందించారు.రాంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలు కూడా మద్యపాన నిషేధం అమలు చేయడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీడీఓ, పీహెచ్‌సీ డాక్టర్, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 200 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు మేనమామైన వేళ...


- కార్యకర్త పుత్రిక కర్ణవేదనంలో మాజీ ఎమ్మెల్యే



పెద్దపల్లి ప్రతినిధి మార్చి 16 అక్షరం న్యూస్;

సాధారణంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఆదుకుంటాం...అండగా ఉంటామని చెబుతుంటారు. ఓట్లు..ఎన్నికల అయిపోయి అధికారంలోకి వచ్చినా రాకపోయినా మళ్లీ ఆ పేదింటి వైపు కానీ కార్యకర్తల వైపు కానీ కన్నెత్తి చూడరు....ఇక నమ్ముకున్న కార్యకర్తలైతే తమ గోడు చెప్పుకోవడం తప్ప కనీసం వారి అవసరాలు తీర్చరు...ఇది నేటి సమాజంలో జరుగుతూనే ఉంది..కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా జరుగుతోంది. ఓ మాజీ ఎమ్మెల్యే తన పార్టీ కార్యకర్త పుత్రిక కర్ణవేదన కార్యక్రమంలో మేనమామ స్థానంలో కూర్చిండి వేడుకను పూర్తి చేశారు. మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన గోషిక అరుణ కుమార్ల వైష్ణవి కర్ణవేదన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ చిన్నారికి మేనమామలా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముందుండి కర్ణవేదన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఎక్కడైనా ఒక రాజకీయ నాయకుడు తన కార్యకర్త ఇంట్లో జరిగే వేడుకలకు వీఐపీల వచ్చి వెళ్తుంటారే కానీ ఆ కుటుంబంలో ఒక సభ్యుడిలా ఉండి ఆ ఇంటిలో ఒక స్థానాన్ని తీసుకుని ముందుకు నడిపించడం ఎక్కడా చూడలేదని, ఇది మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గొప్పతనమంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.

## అనారోగ్యం తో వ్యక్తి మృతి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 17(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన సువర్ణపాక లక్ష్మయ్య మాజీ పటేలు (పోస్టల్ డిపార్ట్మెంట్ రిటర్మెంట్) అనారోగ్యం మృతి చెందినదనితెలుపుటకు చింతిస్తున్నాం. సువర్ణపాక లక్ష్మయ్య గారికి ప్రగాఢ సంతాపని వారి కుటుంబనికి సానుభూతిని తెలుపుచున్నాను మృతిచెందిన సువర్ణపాక లక్ష్మయ్య గారికి ఇద్దరు కుమారులు ఇద్దరు బిడ్డలు సోమవారం ఉదయం సమయంలో మృతి చెందారు దీంతో వారి కుటుంబలో విషాద చేయాల అలుముకూన్నాయి

## వేసవి నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు పని వేళలు మార్చాలి.. మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలి




జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వేసవి ఎండలు రోజురోజుకు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పనివేళలను మార్చాలని సింగరేణి అధికారులకు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.సోమవారం సింగరేణి ఆర్జీ-1 ఏరియా ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్, సివిల్ డీజీఎం వరప్రసాద్, ఫారెస్ట్రీ మేనేజర్ బానోత్ కర్ణ లకు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ శనగల శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతతో కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే కాంట్రాక్ట్ కార్మికులకు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పనివేళలు మార్చేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించి ఎండల ప్రభావం నుంచి రక్షణ కల్పించాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## పెద్దపల్లి జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వేగవంతం

- మార్చి 8 నుంచి 16 వరకు 150 మందికి టీకాలు -- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ వెల్లడి



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 16 అక్షరం న్యూస్;

గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమం పెద్దపల్లి జిల్లాలో వేగంగా కొనసాగుతోందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యసంస్థల ద్వారా అర్హత కలిగిన బాలికలకు ఈ టీకా అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.మార్చి 8 నుంచి మార్చి 16 వరకు జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాల్లో మొత్తం 28 వ్యాక్సినేషన్ సెషన్లు నిర్వహించి 150 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు ఇచ్చినట్లు వెల్లడించారు.మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 7 సెషన్లు నిర్వహించి 33 మందికి టీకాలు అందించగా, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో 8 సెషన్ల ద్వారా 47 మందికి టీకాలు ఇచ్చారు. అలాగే రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 8 సెషన్లు నిర్వహించి 42 మందికి టీకాలు అందించగా, సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 5 సెషన్ల ద్వారా 28 మందికి టీకాలు ఇచ్చినట్లు తెలిపారు.గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా 14 సంవత్సరాల బాలికలు ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఈ టీకా ఉచితంగా అందుబాటులో ఉందని తెలిపారు.అర్హత కలిగిన బాలికలు సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చి ఈ టీకాను పొందాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలను తీసుకువచ్చి టీకా వేయించుకోవాలని ఆయన కోరారు. గర్భాశయ క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.

# జనగణన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ
- భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం
- జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-16 అక్షరం న్యూస్;

జనగణన 2027 కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.సోమవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ.

అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ, జనగణన తొలి దశ పై శిక్షణ కార్యక్రమం మార్చి 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడుతుందని అన్నారు.జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అణ్వాయుధాలు కాదు ప్రపంచ శాంతి కావాలి

- పెంచిన నిత్యవసర సరుకులు గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- తాండ్ర సదానందం సిపిఐ జిల్లా కార్యదర్శి

పెద్దపల్లి టౌన్ మార్చి 16 అక్షరం న్యూస్

సామ్రాజ్యవాదం దురాక్రమనే లక్ష్యంగా అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారిన ఇజ్రాయిల్ దేశ అధ్యక్షుడు జియోనిస్ట్ ఇరాన్ పై దాడి చేయడం అంతర్జాతీయ హక్కుల ఉల్లంఘన అని తక్షణమే యుద్దాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు అమెరికా సామ్రాజవాదం నశించాలి, ఇరాన్ దేశంపై యుద్ధోన్మాధ ట్రంప్ అమెరికా,నేతన్యాహు ఇజ్రాయిల్ దాడిని ఖండిద్దాం, ఇరాన్ పై యుద్ధం ఆపాలని, యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా అధ్యక్షుడు ట్రంపు రక్తం మరిగిన అడవి జంతువులాగా ప్రవర్తిస్తూ తమ చేతిలో ఇజ్రాయిల్ దేశాన్ని కీలుబొమ్మలాగా ఆడిస్తూ ఆర్థిక ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు ఇరాన్ పై యుద్ధం ప్రకటించి వేలాదిమందిని బలి తీసుకుంటున్నారని యుద్ధం ఎప్పటికీ సాధారణ ప్రజలకు మేలు చేయదని, యుద్ధం వల్ల కార్మికులు, రైతులు, పేద ప్రజలు నష్టపోతారని, లక్షలాదిమంది అమాయక ప్రజలు ప్రాణాలను కోల్పోతారని అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలను యుద్ధం ద్వారా పరిష్కరించడానికి పోతే అంతర్జాతీయ శాంతికి ముప్పు వాటిల్లుతుందని సమస్యల పరిష్కారానికి చర్చలు పరస్పర గౌరవం ఉన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రపంచంలోని కార్మిక వర్గం, సామ్రాజ్యవాద శక్తులు, శాంతి ప్రియులు ఐక్యంగా గలం వినిపించాలన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రజలు పోరాటం చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ పిలుపునిస్తుందన్నారు. ఇరాన్ పై యుద్ధం జరుగుతుంటే మన దేశ ప్రధాని మోడీ నేతృత్వంలో భారత విదేశాంగ విధానంలో లోతైన సంక్షోభాన్ని ప్రతిబిం ఇస్తుందన్నారు డోనాల్డ్ ట్రంప్ నిర్దేశించిన అనుమతి, సమయపాలనకు లోబడి రష్యా భారతదేశం యొక్క చమురు వాణిజ్యం అవమానకరమైన పరిస్థితి, వాషింగ్టన్ నుంచి వచ్చే ఒత్తిడి కి ప్రభుత్వం తలవంచడం ద్వారా దేశ సార్వభౌమత్వ నిర్ణయాధికారంలో రాజీ పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్. కే కనకరాజు. మణికొండ మణికొండ ఓదెమ్మ. మార్కాపూరి సూర్య జిల్లా తాళ్లపల్లి లక్ష్మణ్.కౌన్సిల్ సభ్యులు ఆరెపల్లి మానస్ కుమార్. రేణుకుంట్ల రమ.బాలసాని లెనిన్. రాజారత్నం. కల్లెపల్లి నవీన్. చంద్రగిరి ఉదయ్. నాగరాజు. సుధీర్. శివ. పోలుయాదగిరి. జోగుల. రామస్వామి. మాచర్ల లక్ష్మణ్. సుద్దాల అనురాజ్ జూపక రాంచందర్. శనిగరం తిరుమల.రేణుక తదితరులు పాల్గొన్నారు.




## బ్రెయిన్ స్ట్రోక్‌తో జూనియర్ అసిస్టెంట్ మృతి

- .పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో విషాదం



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 16 అక్షరం న్యూస్;

పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎరబటి సాకేత్ బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఈ ఘటనతో కార్యాలయ సిబ్బంది, సహోద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

అందిన సమాచారం ప్రకారం సాకేత్‌కు అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించింది. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిసింది.

సాకేత్ తన విధుల్లో క్రమశిక్షణతో పనిచేస్తూ సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి ఉండేవారని సహచరులు తెలిపారు. ఆయన మృతి వార్త తెలిసి తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

సాకేత్ మృతిపై అధికారులు, సహోద్యోగులు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టిన బైక్

- బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు!లి




మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మార్చి 17(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అజాగ్రత్తగా వచ్చిన బైక్, నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని బలంగా ఢీకొట్టింది.కొత్తగూడ మండలం రౌతుగూడెం గ్రామానికి చెందిన వీరన్న (58) అనే వ్యక్తి, మండల కేంద్రంలో తన పనులు ముగించుకుని రాత్రి సమయంలో ఇంటికి కాలినడకన బయలుదేరారు. కొత్తగూడలోని పోచమ్మ గుడి సమీపంలోకి రాగానే, కోనాపూర్ గ్రామానికి చెందిన అక్కెర్ల నితీష్ (26) అనే యువకుడు తన బైక్‌తో వీరన్నను వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడని సమాచారం ఈ ప్రమాదంలో వీరన్నకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది (పైలట్ ఫక్రుద్దీన్, ఈఎంటీ మహేందర్) ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితుడిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.?ప్రస్తుతం బాధితుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జలాభిషేకం, పుట్ట బంగారం ... బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 16 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా సోమవారం జరిగిన జలాభిషేకం, పుట్ట బంగారం కార్యక్రమంలో డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలతో గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఆరుకొండ మల్లేష్ గౌడ్, గడ్డం తిరుపతి గౌడ్, ఆరుకొండ చెంద్రయ్య గౌడ్, బొంగోని శంకర్ గౌడ్, రమేష్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, గడ్డం అనీల్ గౌడ్, బొంగోని శ్రీధర్ గౌడ్, గడ్డం శ్రీకాంత్ గౌడ్, జనగామ శేఖర్ గౌడ్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు.

## మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 4 కోట్ల 60 లక్షలతో 228 యూనిట్లు జిల్లాకు కేటాయింపు

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 16 అక్షరం న్యూస్;

మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 7 లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు మార్చి 24 లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ ష్ట్రజూం:￼/స్త్రశీఎ-ఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 16 అక్షరం న్యూస్;

గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపక బృందం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించింది. ఈ సందర్భంగా వారు అడ్మినిస్ట్రేషన్ విభాగంలోని బండి ప్రకాష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.అధ్యాపకులు మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్మెంట్‌ను ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు కూడా జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫలితంగా బోధన మరియు బోధనేతర సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మేమంతా పీజీ, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు లభించక ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ కుటుంబాలను పోషిస్తున్నామని పేర్కొన్నారు. అయితే జీతాలు ఆలస్యంగా రావడం వల్ల కుటుంబ ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఉపాధ్యాయులు ఈ ఉద్యోగాలను వదిలివేయాల్సిన పరిస్థితి వస్తుందని, తద్వారా అనేక కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి ప్రజా ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని కళాశాల యాజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను త్వరితగతిన విడుదల చేసి ఉద్యోగులను ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు పనుల ప్రారంభించిన లిసర్పంచ్ మల్లెల భాగ్యమ్మ



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మార్చి 17(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మైలారం చెరువు వైపు వెళ్లే రైతులకు, ప్రజలకు ఇక రహదారి కష్టాలు తీరనున్నాయి. నర్సంపేట ప్రధాన రహదారి నుండి మైలారం చెరువు వరకు కిలోమీటర్ మేర ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రోడ్డు పనులను సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ సోమవారం ఘనంగా ప్రారంభించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, వ్యవసాయ పనుల నిమిత్తం మైలారం చెరువు వైపు వెళ్లే రైతులకు ఈ రోడ్డు ఉపయోగపడుతుందని, ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు, కూలీలకు సూచించారు.కార్యక్రమంలో కార్యదర్శి సుమన్ రెడ్డి,వార్డు సభ్యుడు ?దేవులపల్లి రాజు గ్రామ పెద్దలుగుమ్మడి సమ్మయ్య,మల్లెల బాబు, మల్లె లక్ష్మణ్.ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కంగాల రాజు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ బైరెడ్డి రాజేష్ రెడ్డి



జనగావం జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్), మార్చి 16: రఘునాథపల్లి తహసీల్దార్ గా బైరెడ్డి రాజేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇంతకు ముందు ఇక్కడ తహసీల్దార్గా పని చేసిన ఫణికిశోర్ జనగామ కలెక్టరేట్ కు బదిలీ కాగా, ఆయన స్థానంలో జఫర్గడ్ తహసీల్దార్ పని చేస్తున్న బైరెడ్డి రాజేష్ రెడ్డి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరంగా ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో కృషి చేస్తానని, అందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ రాజేష్ రెడ్డికి తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలిపారు

## రాజీవ్ నగర్ ప్రజల తాగునీటి సమస్యపై అధికారులకు వినతి

- **పరిష్కారం కోరిన ఆంజనేయులు సాగర్**



శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి మార్చి 16:

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తీలో ఎత్తైన ప్రాంతంలో కొన్ని ఇళ్లు ఉండడం వల్ల అక్కడి నివాసితులకు సరిపడా తాగునీరు చేరడం లేదు. ముఖ్యంగా వేసవి కాలం కావడంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ వెంటనే హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్ బి జనరల్ మేనేజర్ హరి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎత్తైన ప్రాంతం కారణంగా అక్కడి ఇళ్లకు సరిపడా నీరు చేరేలా ప్రత్యేకంగా బూస్టర్ మోటార్ ఏర్పాటు చేయాలని, అలాగే నీటి పైప్‌లైన్ ఒత్తిడిని పెంచి తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని వినతిపత్రంలో కోరారు. అంతేకాకుండా, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తాత్కాలికంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్ బి జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న సాగర్, నరసింహ, వెంకటేష్, రోహిత్ సాగర్ పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- **పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య**
- **ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన పెద్దపల్లి ఆర్డీవో**



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 16 అక్షరం న్యూస్;

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిపెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్యలి అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిపెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తో పాటు పాలనాధికారి బి. ప్రకాష్లి కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం చెందిన గెల్లు కేతమ్మ వృధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తెలిపారు.అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యా శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని తెలిపారు.ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎలాంటి పన్ను లు చెల్లించకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బ్రింద ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి గంగయ్య తెలిపారు.పజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తమ డిమాండ్లు అమలు చేయకపోతే

# 31 లోగా ఎప్పుడైనా సమ్మెకు వెళ్తాం..

- **సింగరేణి ఆర్ జీవన్ అధికారుల సంఘం నోటీసుజారి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణిలో అధికారుల సమ్మె సైరన్ సమస్యల పరిష్కారం కోసం గత్యంతరం లేక ఆందోళన

నేడు యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వనున్న సీఎంవోఏఐ సింగరేణి కాలరీస్ అధికారుల సమ స్యలను రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదని, గత్యంతరం లేక సమ్మెకు పూనుకుం టున్నట్టు సింగరేణి కాలరీస్ అధికారుల సంఘం ప్రకటించింది.ఈ సందర్భంగా కోల్ మైన్స్ ఆఫీ సర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంవోఏఐ) బి.మల్లెశం, కోల మల్లెశం, వైస్ ప్రెసిడెంట్ ఏరియా ప్రెసిడెంట్ ఆర్జీ.1 అద్వర్యంలో జియం కార్యాలయం ఆవరణలో అర్జీ.1 జియం లలిత్ కుమార్ గారికి మెమోరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా నిన్నటి రోజున కోల్ మైన్స్ ఆఫీ సర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంవోఏఐ) సింగరేణి కాలరీస్ విభాగం కేంద్ర కమిటీ విస్తృత సమావేశం రామగుండం రీజియన్ ఇల్లెందు క్లబ్లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి లోని 12 ఏరియాల నుంచి ఏరియా వైస్ ప్రెసిడెంట్లు, సెంట్రల్ కమిటీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సింగరేణి అధి కారుల సంఘం సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, పెద్ది నర్సింహులు (కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ), పొనుగోటి శ్రీని వాస్, (వైస్ ప్రెసిడెంట్), ఇ.నరేష్ (ట్రెజరర్) మాట్లాడుతూ.. సింగరేణి అధికారులు వారి కుటుంబాలు వ్యక్తిగత జీవితం కన్నా సంస్థ పురోభివృద్ధి పైననే ఎక్కువ దృష్టి సారిస్తున్నారని తెలిపారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కంటే తక్కువ జీతంతో పని చేస్తున్నప్పటికీ అటు ప్రభుత్వం ఇటు యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సరిహ ద్దుల్లో సైన్యంలో తప్ప ఎక్కడా కూడా అధికారులు తమ విధి నిర్వహణలో చనిపోవడం జరగదని, కానీ సింగరేణిలోనే కార్మికులు, అధికారులు చనిపోవడం జరుగుతుందని తెలిపారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి అధికారులకు జీతభత్యాలు వర్తిం పజేయడం లేదని ఆరోపించారు. పెరిగిన వేతనాలు జనవరి 2026 నుంచి కోల్ ఇండియా బొగ్గు గనుల అధికారు లకు అమలు చేస్తున్నప్పటికీ ఇంతవరకు సింగరేణిలో అప్ గ్రేడ్ అమలు చేయలేదని, జీతంలో భాగమైన ప్రతిభ ఆధారిత చెల్లింపు (పీ ఆర్ పి) ప్రతీ సంవత్సరం జీతంలో భాగంగా చెల్లించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. సింగ రేణిలో 2021-22 ఆర్థిక సంవత్సరం వరకు (పీ ఆర్ పి) చెల్లించారని, మళ్లీ ఇప్పటివరకు చెల్లించలేదని విమర్శించారు. అందుకే ఆందోళనలకు పూనుకొనాలని నిర్ణయించామని ప్రకటించారు. ఈ మేరకు మార్చి 16న సమ్మె నోటీసు యాజమాన్యానికి ఇవ్వడం జరరిగినదని, అనంతరం ఈ నెల 31లోపు ఎప్పుడైనా సమ్మెకు వెళ్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పొనుగోటి శ్రీనివాస్,ఏరియా అధ్యక్షులు బి. మల్లెశం, ఏరియా సెక్రటరీ శ్రీ కోల మల్లెశం, వైస్ ప్రెసిడెంట్ పెరుమల్ల శ్రీనివాస్, డాక్టర్ విష్ణు, శ్రీ. అంజయ్య సెక్రటర్,శ్రీ.క్రాంతి ట్రెజరర్ ,అన్ని డిపార్ట్మెంట్ మరియు గనుల ఉన్నతాధికారులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీ పార్క్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు

# 170000 విలువైన కంప్యూటర్లు బహుకరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 36వ డివిజన్ స్థానిక గాంధీనగర్ లోని గాంధీ పార్క్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సోమవారం బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్షా 70వేల విలువైన ఐదు కంప్యూటర్లు, నాలుగు సీసీ కెమెరాలను అందజేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ మహంకాళి స్వామి రిబ్బన్ కట్ చేసి సీసీ కెమెరాలను, అనంతరం ప్రీ ప్రైమరీ ప్లే ఏరియాను లాంఛనంగా ప్రారంభించారు. డెస్క్ టాప్ కంప్యూటర్స్ ను ఉపాధ్యాయులకు అందజేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తాను సైతం ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రభుత్వ విద్యాసంస్థలలోనే అభ్యసించానని గుర్తు చేశారు. సాంకేతిక విద్య కోసం విద్యార్థులకు కంప్యూటర్లు అందజేసిన బెస్ట్ రన్నర్స్ సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక 36వ డివిజన్ కార్పొరేటర్ కల్వల పద్మావతి-రంజిత్, రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం, బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి కోలేటి సతీష్, ఇతర కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు మీర్జా ఫజల్ బేగ్, వడ్లూరి రవి, దాసరి విజయ్ కుమార్, దూళికట్ట సతీష్, జగిత్యాల మాజీ ఎంపీడీవో అల్లెంకి లింగమూర్తి, ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి సంపత్, ఉపాధ్యాయులు విజయ శాంతి, సంపత్, స్వరూప్ చంద్, రమేష్, రవి, సంగీత, రమాదేవి, గోదాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన మేయర్ మహంకాళి స్వామి

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎమ్మెల్యే లిమక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్లి ఆదేశాల మేరకు, 33వ డివిజన్ కార్పొరేటర్ లిమెరుగు భూలక్ష్మి -- లింగమూర్తి అధ్యక్షతన 33వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బూడిద స్వప్న ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నగరపాలక సంస్థ మేయర్ లిమహంకాళి స్వామి





ముఖ్య అతిథిగా విచ్చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి సంస్థ సేవలు అభినందనీయం

- ధ్యానం తో ప్రశాంతమైన జీవితం..
- మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని
- బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలు

కరీంనగర్/హుజురాబాద్/మర్చి 16/అక్షరం న్యూస్:
ప్రపంచ శాంతి కోసం బ్రహ్మకుమారి సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని, ఆ సంస్థ అందిస్తున్న రాజయోగ ధ్యానాన్ని ఆచరిస్తే ప్రశాంతమైన జీవితం పొందవచ్చని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రజాపిత ఈశ్వరీయ బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన చైర్పర్సన్ మాట్లాడుతూ... రాజయోగ ధ్యానం, ఆధ్యాత్మిక విద్య ద్వారా వ్యక్తిగత పరివర్తన, ప్రపంచ శాంతి కోసం బ్రహ్మకుమారి సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. రాజయోగ మెడిటేషన్ ద్వారా మనసుకు ప్రశాంతత దొరుకుతుందన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి సహజం అని, ఫలితంగా చిరాకు, విసుగు, అనాసక్తత ఆవరించి జీవన నాణ్యత దెబ్బతింటుందన్నారు. వీటిని వదిలించుకోవాలంటే మానసిక ప్రశాంతత చేకూర్చుకోవాలని, ఇందుకు అనువైన మార్గం 'ధ్యానం' అని పేర్కొన్నారు. ధ్యానం అనేది విశ్రాంత స్థితి అని, నిద్రను మించిన లోతైన నిద్రావస్థ స్థితి, ఈ స్థితిలో మనసు స్థిరంగా, నిశ్చలంగా, ప్రశాంతంగా ఉంటుందన్నారు.

**కౌన్సిలర్ అంటే పదవి కాదు బాధ్యత..**

**బ్రహ్మకుమారి కల్పన**



సమాజ హితమే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని 'కౌన్సిలర్' అంటే కేవలం పదవి కాదని, ఒక బాధ్యత అని సుబేదారి సెంటర్ ఇంచార్జ్ బ్రహ్మకుమారి కల్పన అన్నారు. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ప్రతినిధులైన 'కౌన్సిలర్ల' పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వార్డు అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే వ్యక్తిని నిజమైన నాయకుడిగా సమాజం గుర్తిస్తుందన్నారు. వార్డులో ఏ సమస్య వచ్చినా మొదట గుర్తుకు వచ్చే పేరు కౌన్సిలర్ అని, పైన పేర్కొన్న లక్షణాలను పుణికిపుచ్చుకున్న నాయకుడు ఉన్న చోట అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. పదవి అనేది అధికారం చలాయించడానికి కాదని, అది ఒక సేవ చేసే అవకాశమని భావించినప్పుడే ఆ పదవికి పూర్తి సార్థకత చేకూరుతుందని తెలిపారు. ఉగాదిని నూతన ఆధ్యాత్మిక సంవత్సర ఆరంభంగా, ఆత్మ పరిశుద్ధతకు సంకేతంగా జరుపుకుంటామన్నారు. ఈ పర్వదినాన 'ఆత్మకు నూతన ఆభరణం' (జ్ఞానం) అలంకరించుకోవాలని, పాత కర్మలను వదిలి కొత్త సంకల్పాలతో జీవించాలని, షడ్రుచుల పచ్చడిలా జీవితంలోని కష్టసుఖాలను సమదృష్టితో స్వీకరించాలన్నారు. ఆత్మస్థైర్యం, మహిళలే నూతన భారతానికి ధైర్యం అని, అదేవిధంగా వివిధ కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక జాగృతి ద్వారా అందరిని చైతన్యం చేయాలనే పరమాత్ముడు ఈ సృష్టిలోకి అవతరించి ప్రవేశించే రాజయోగం ద్వారా అనేక లాభాలు కలుగుతాయని ఆమె వివరించారు. ఈ సందర్భంగా ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సెంటర్ ఇంచార్జ్ శ్రీవాణి అక్కయ్య, ఈశ్వరయ్య, రాజయ్య, జ్యోతి రాణి, కౌన్సిలర్లు సొల్లు సునీత, బండ సిందూజ, ఇల్లందుల సమ్మయ్య, సందమళ్ళ పుణ్య, వజ్జెపల్లి వెంకటేశ్వర్లు, బండ వెన్నెల, ప్రతాపమంజుల, గోస్కుల రాజ్ కుమార్, పంజాల మనోజ్, వడ్లూరి శ్రీలేఖ, నాంపల్లి శ్రీనివాస్, కొండా ప్రశాంతి, కేసిరెడ్డి లావణ్య, కోయాల్కర్ భారతి, తాళ్లపల్లి రమేష్, బోరాగాల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైల్వే సమస్యలపై లోక్‌సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- కాజీపేటను రైల్వే జోన్ ఏర్పాటు చేయాలి

జనగామ జిల్లా రఘునాథపల్లి( అక్షరం న్యూస్) మార్చి 16 :
తెలంగాణ రాష్ట్ర రైల్వే మౌలిక వసతుల అభివృద్ధిపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య బలంగా స్వరం వినిపించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైల్వే మంత్రిత్వ శాఖ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై జరిగిన చర్చలో ఎంపీ పాల్గొని తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఔషధ పరిశ్రమలు, పారిశ్రామిక రంగాల్లో వేగంగా



ఎదుగుతున్నప్పటికీ రాష్ట్రంలోని రైల్వే మౌలిక వసతులు ఆ స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఎంపీ పేర్కొన్నారు. దశాబ్దాల పోరాటాల ఊతంగా కార్యరూపం దాల్చుతున్న రైల్వే మాన్యు ఫాక్చరింగ్ యూనిట్ లో స్థానికులకు ఉపాధి ఉద్యోగావకాశాలు తప్పనిసరిగా కల్పించాలని ఈ దిశగా జరిగే అన్ని ప్రయత్నాలకు తాను నాయకత్వం వహిస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేసారు.ప్రత్యేకంగా దేశంలోనే అత్యంత రద్దీగా మారిన కాజీపేట జంక్షన్‌ను డీకాంజెస్ట్ చేయడం అత్యవసరమని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో కాజీపేటలో ప్రతిపాదిత రైల్ అండర్ రైల్ టన్నెల్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. అలాగే ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌ను తక్షణమే ప్రారంభించాలని కోరారు.అదేవిధంగా పరిపాలనా సౌలభ్యం కోసం కాజీపేట కేంద్రంగా కొత్త రైల్వే జోన్ లేదా బలమైన సబ్ జోన్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు.హైదరాబాద్‌ను చెన్నై, బెంగళూరు, పుణే నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైల్వే కారిడార్ల ప్రకటనను స్వాగతించిన ఎంపీ డా. కడియం కావ్య, వాటి అమలు కోసం స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించి పనులు వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణలో వెనుకబడిన మరియు గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ మెరుగుపర్చేందుకు ట్రాక్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని కూడా ఎంపీ కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రాజెక్టులు అత్యంత కీలకమని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవి క్లబ్ నివాళులు

- మజ్జిక పంపిణి కార్యక్రమం




కరీంనగర్/జమ్మికుంట/మార్చి 16/అక్షరం న్యూస్:
అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద శ్రీ పొట్టి రాములు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్ మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 41 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్ర సాధనలో అమరజీవి పొట్టి శ్రీరాములు పాత్ర అపారమని పేర్కొన్నారు. వారి దీక్ష, పట్టుదల, త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.జయంతి సందర్భంగా ప్రజలకు మజ్జిగ, చల్లటి మంచినీళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు, కోశాధికారి అయితు శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, ఐపిసి గంప సురేందర్, జిల్లా గోసేవ కోఆర్డినేటర్ రావికంటి నీలకంఠ, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ అయితు సుధాకర్ తదితర వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మార్చి 16:
మండలంలోని కన్నాయిపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే మహిళా సంఘం భవనంకు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు లోనే శ్రావణ్ కుమార్ సోమవారం భూమి పూజ నిర్వహించి శంక స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, నిధుల మంజూరు కోసం సహకరించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి సిసి రీనావతి. బాష పాకకుమార్, ఉప సర్పంచ్ శ్రీవాణి, మల్కపురం రాజు, మంతపురి యాదయ్య, రామగోని సరస్వతి, ఎలిశాల విజయ, పంచాయతీ కార్యద ర్శి భాస్కర్, మల్కపురం లక్ష్మీనారయణ, సాయిలు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 16:
కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై సోమవారం ఖాళీ గ్యాస్ సిలిండర్తో నిరసన వ్యక్తం చేశార .వంట గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పెను భారం మోపి నడ్డి విరిసిందని సిపిఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, కందుకూరి మల్లేషం, పసులడానేలు, జెనిగల అంజయ్య, ముప్పిడి ఎల్లయ్య, మురళి, బాషపాక ఏలియా, కృపానందం, సుధాకర్, శ్రీకాంత్, ప్రవీణ్, వెంకటయ్య, మల్లేషం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మిని లెదర్ పార్క్ ప్రారంభించాలని ఎండి ప్రశాంత్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన సొసైటీ నాయకులు



కరీంనగర్/జమ్మికుంట/మార్చి 16/అక్షరం న్యూస్:
జమ్మికుంట మినీ లెదర్ పార్క్ వెంటనే ప్రారంభించాలని మలుపు చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ సంఘం గౌరవ అధ్యక్షులు ఆరెపల్లి రాజేందర్ ములుగు రాజు ఆదేశాల మేరకు అధ్యక్షులు రామంచ రాజారాం కమిటీ సభ్యులతో కలిసి లిడ్ క్యాప్ ఎండి ప్రశాంత్ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఎండి ప్రశాంత్ కుమార్ జమ్మికుంట మినీ లెదర్ పార్కును సందర్శించగా చర్మకారుల అభివృద్ధి కొరకు పార్కును వెంటనే ప్రారంభించాలని అందులో ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించి మాస్టర్ ట్రైనర్స్ కు ఉపాధి పొందేలా చూడాలని వినతి పత్రం అందజేశామన్నారు ఎండి ప్రశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రారంభించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మడిపల్లి రమేష్ జన్నె కొండయ్య గంగారపు శ్యాము చిట్యాల మొగిలి ఈదునూరి సరోజన మడిపల్లి లక్ష్మి మడిపల్లి సమ్మక్క తోపాటు సభ్యులందరూ పాల్గొన్నారు.

# ప్రజా వ్యాయామం పర్యావరణానికి హితం చేసేదిగా ఉండాలి.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..



నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించే శారీరక వ్యాయామ కార్యక్రమాలు వాతావరణ మార్పులను తగ్గించడంలోనే కాదు, ప్రజల ఆరోగ్యాన్ని, సమానత్వాన్ని కూడా మెరుగుపరచగలవని తాజా అధ్యయనం తెలియజేస్తోంది. న్యూజిలాండ్‌లోని Auckland University of Technology పరిశోధకులు Physical Activity and Climate Change Model అనే ఒక కొత్త కాన్సెప్చువల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించారు. ఇది శారీరక వ్యాయామం, వాతావరణ మార్పు సమస్యలను కలిపి పరిష్కరించడానికి ఒక మార్గదర్శకంగా పనిచేస్తుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ మోడల్ వివరాలను Nature Health అనే జర్నల్‌లో ప్రచురించారు. శారీరక వ్యాయామం, వాతావరణ మార్పు అంశాలను వేర్వేరుగా కాకుండా కలిసి పరిష్కరిస్తే, ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి మరింత లాభం కలుగుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ప్రజలను శారీరకంగా చురుకుగా ఉండేలా చేసే ప్రయత్నాలు సరిపోవడం లేదు. ప్రజారోగ్యం, సమాజ లక్ష్యాలు సాధించాలంటే సమన్వయంతో కూడిన చర్యలు అవసరమని మొదటి పరిశోధన పత్రం ద్వారా పరిశోధకులు తెలిపారు.

### వాహనాల పై ఆధారపడడం తగ్గాలి..

ఈ మోడల్ ప్రకారం హీట్‌వేవ్స్, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులు బయటకు వెళ్లి వ్యాయామం చేయడానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో ప్రజలు నడక, సైక్లింగ్ వంటి కార్యకలాపాలు చేయడం తగ్గుతోంది. పరిశోధకుల ప్రకారం నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం వంటివి పెరిగితే వాహనాలపై ఆధారపడటం తగ్గుతుంది. దీంతో కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుంది. మరొక పరిశోధన పత్రం చీఫ్‌బతీవ వీవఒఅఎఅఅవ జర్నల్‌లో ప్రచురించబడింది. ఇందులో 68 దేశాల డేటాను విశ్లేషించారు. అందులో కనిపించిన విషయం ఏమిటంటే, ధనిక దేశాల్లో ఉన్న సంపన్న పురుషులకు రెక్రియేషనల్ వ్యాయామం చేసే అవకాశాలు ఎక్కువ. పేద దేశాల్లో ఉన్న పేద మహిళలకు ఈ అవకాశాలు చాలా తక్కువ. ఇరువర్గాల మధ్య వ్యత్యాసం సుమారు 40 శాతం వరకు ఉంది. అయితే శారీరక శ్రమతో కూడిన పని మాత్రం పేద వర్గాల్లో ఎక్కువగా కనిపించింది.

### అమలు చాలా తక్కువే..

అలాగే మూడవ పరిశోధన పత్రం కూడా Nature Health లో ప్రచురించబడింది. ఇందులో 200 దేశాల్లో 2004 నుండి 2025 వరకు రూపొందించిన 661 జాతీయ విధానాలను పరిశీలించారు. అందులో ప్రధానంగా తేలింది ఏమిటంటే, చాలా దేశాలు శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించే విధానాలను రూపొందించాయి. కానీ వాటి అమలు చాలా తక్కువగా ఉంది. 661 విధానాల్లో కేవలం 38.7% (256 విధానాలు) మాత్రమే ఆరోగ్యం, విద్య వంటి మూడు లేదా అంతకంటే ఎక్కువ ప్రభుత్వ శాఖలను కలిపి అమలు చేయడానికి చర్యలు తీసుకున్నాయి. అంతేకాకుండా పరిశోధకులు 46 మంది కీలక వ్యక్తులతో (ప్రభుత్వ అధికారులు, అకడమిక్‌లు, పాలసీ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు) ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారి ప్రకారం, శారీరక వ్యాయామానికి రాజకీయ ప్రాధాన్యం తక్కువగా ఉండటం అమలు జరగకపోవడానికి ప్రధాన కారణం. అయితే ఇది నెమ్మదిగా పెరుగుతోందని కూడా వారు చెప్పారు.

నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించే విధానాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా వాతావరణ మార్పును తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే ఈ రెండు అంశాలను కలిపి చూడడం భవిష్యత్తులో అత్యంత ముఖ్యమని పరిశోధకులు సూచిస్తున్నారు.

# వేసవిలో దీన్ని తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.. అత్యంత సహజమైంది, సురక్షితమైంది..



వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు సహజమైన చల్లదనాన్ని ఇచ్చే పదార్థాలను వెతుకుతున్నారు. సహజంగా చల్లదనాన్ని ఇచ్చే వాటిలో గోండ్ కతిరా ఒకటి. ఇది సాధారణంగా చాలా మంది వంటింటి మసాలా డబ్బాలో ఉంటుందని చెప్పవచ్చు. దీనిని ట్రాగాకాంత్ గమ్ అని కూడా పిలుస్తారు. ఇది అస్ట్రాగలస్ అనే మొక్క నుండి వస్తుంది. ఫాలూదా వంటి పానీయాల్లో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. పొట్ట ఆరోగ్యానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. జీర్ణాశయ ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సర్వేల ప్రకారం 80% మందికి ఆమ్లత్వం లేదా గుండెల్లో మంట వంటి సమస్య ఉంటున్నాయి. అందులో 40% మందికి రోజూ ఈ సమస్య కనిపిస్తోంది. ఈ పరిస్థితిని ICMR (Indian Council of Medical Research), CBHI (Central Bureau of Health Intelligence) వంటి సంస్థలు గమనిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గోండ్ కతిరా జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. గోండ్ కతిరా పొట్ట ఆరోగ్యానికి ఏవిధంగా మేలు చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### మంచి బ్యాక్టీరియా వృద్ధికి..

సింథటిక్ కూలింగ్ డ్రింక్స్ కేవలం తాత్కాలిక చల్లదనం మాత్రమే ఇస్తాయి. కానీ గోండ్ కతిరా సహజ ప్రీబయోటిక్. ఇది జీర్ణాశయంలో ఉండే మంచి బ్యాక్టీరియా అయిన బైఫిడో బ్యాక్టీరియా, లాక్టోబాసిల్లస్ పెరగడానికి సహాయ పడుతుంది. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందడానికి సరైన ఉపరితలాన్ని అందించడం ద్వారా, ఇది లోపలి నుండి పేగు అవరోధాన్ని బలపరుస్తుంది. అలాగే వేసవిలో డీహైడ్రేషన్ వల్ల మలబద్ధకం పెరుగుతుంది. గోండ్ కతిరాలో ఉన్న కరిగే ఫైబర్ మలాన్ని మృదువుగా చేసి సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. ఇది OTC లాక్సేటివ్‌లా కడుపు నొప్పిని ఇవ్వదు. యాసిడ్ రిఫ్లక్స్ లేదా గ్యాస్ట్రోఓసోఫాగియల్ రిఫ్లెక్స్ డిసీజ్ (GERD) ఉన్నవారికి ఇది ఉపయోగపడుతుంది. నీటిలో నానబెట్టినప్పుడు జెల్‌లా మారి జీర్ణాశయ గోడపై రక్షణ పొరలా పనిచేస్తుంది. దీంతో కడుపులో మంట తగ్గుతుంది.

### బరువు తగ్గేందుకు..

గోండ్ కతిరాలో ఉన్న అధిక ఫైబర్ వల్ల కడుపు త్వరగా నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువగా తినడం తగ్గుతుంది. ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. గోండ్ కతిరా హైడ్రోకలాయిడ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో నీరు నిల్వ ఉండేలా సహాయపడుతుంది. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్, అలసట తగ్గుతాయి. పరిశోధనల ప్రకారం గోండ్ కతిరా బ్లడ్ ప్యూరిఫైయర్‌గా కూడా పనిచేస్తుంది. ఇది పొట్టలో ఉన్న కొన్ని టాక్సిన్స్‌ను బైండ్ చేసి బయటకు పంపుతుంది. దీంతో కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. గోండ్ కతిరాలో క్యాల్షియం, మెగ్నీషియం వంటి మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి ఎముకలు, కండరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విధంగా గోండ్ కటిరా పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### సహజమైంది, సురక్షితమైంది..


వేసవిలో గోండ్ కతిరాను తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వేసవిలో చాలా మంది కూల్‌డ్రింక్స్‌ను తాగడానికి ఇష్టపడతారు. కానీ సింథటిక్ కూలింగ్ డ్రింక్స్‌లో ఫాస్పారిక్ ఆమ్లం, ఆర్టిఫిషియల్ స్వీట్‌నర్స్, కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణాశయానికి హానికరం. గోండ్ కతిరా మాత్రం సహజమైనది, శరీరానికి సురక్షితమైనది. కనుక వేసవిలో చల్లదనానికి సహజంగా లభించే గోండ్ కతిరా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే దీనిని తీసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని కూడా వారు చెబుతున్నారు. ఎండిన గోండ్ కతిరాను తీసుకోకూడదు. నీటిలో నానబెట్టిన తర్వాతే తినాలి. ఎండినదాన్ని మింగితే గొంతులో ఉబ్బి గొంతుకు అడ్డం పడడం వంటి సమస్యలు కలగవచ్చు.

### నీళ్లను బాగా తాగాలి..

అలాగే దీనిని తీసుకునే వారు తగినంత నీరు తాగాలి. ఇది అధిక ఫైబర్ కలిగి ఉండటం వల్ల రోజుకు కనీసం 2-3 లీటర్ల నీరు తాగాలి. అలాగే కొందరిలో దీనిని తీసుకున్న తరువాత గ్యాస్ లేదా కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. గోండ్ కతిరా మందుల శోషణను నెమ్మదించవచ్చు. కాబట్టి మందులు తీసుకున్న కనీసం 2 గంటల తరువాత దీనిని తీసుకోవడం మంచిది. గోండ్ కతిరా సహజమైనది. లెమన్ షికంజీ లేదా పాలు వంటి పానీయాల్లో కలుపుకుని తాగడం వల్ల వేసవిలో చల్లదనం మాత్రమే కాదు, జీర్ణాశయ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

## కాఫీ తాగితే లివర్ క్యాన్సర్ దూరమవుతుందా?

క్రమం తప్పకుండా కాఫీ తాగడం వల్ల శరీరానికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కాఫీ తాగడం వల్ల కాలేయం (లివర్) ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. చాలా మందికి ఉదయం లేవగానే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కాఫీ తాగడం వల్ల ఉత్సాహం కలగడంతో పాటూ ఏకాగ్రత కూడా పెరుగుతుంది. అంతేకాకుండా, శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఒకటైన లివర్‌ను రక్షించడంలో కూడా కాఫీ కొంతవరకు సహాయపడవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.




పరిశోధనలు ఏం చెబుతున్నాయి?

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ చేసిన ఒక అధ్యయనం ప్రకారం, రోజుకు రెండు కప్పుల వరకు కాఫీ తాగే వారిలో సాధారణంగా కనిపించే కాలేయ క్యాన్సర్ హెపాటోసెల్యులర్ కార్సినోమా వచ్చే ప్రమాదం దాదాపు 35 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని తేలింది. ఈ పరిశోధనలో మద్యం సేవించడం, హెపటైటిస్ ఇన్ఫెక్షన్, అలాగే బాడీ మాస్ ఇండెక్స్ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ ఫలితాలు వచ్చినట్లు నిపుణులు తెలిపారు.

కాఫీ ఎలా సహాయపడుతుంది?

కాఫీ కేవలం కెఫిన్ ఉన్న పానీయం మాత్రమే కాదు. ఇందులో పాలీఫెనాల్స్, డైటర్పెన్స్, యాంటీఆక్సిడెంట్లు వంటి శరీరానికి ఉపయోగకరమైన వందలాది సమ్మేళనాలు ఉంటాయి. నిపుణుల ప్రకారం ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. కాలేయ ఎంజైమ్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. దీని వల్ల కాలేయ సంబంధిత వ్యాధులు, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కొంతవరకు తగ్గవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

రోజుకు ఎంత కాఫీ తాగాలి?

నిపుణుల సూచన ప్రకారం రోజుకు 2 నుంచి 4 కప్పుల వరకు మితంగా కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదిగా భావిస్తున్నారు. ఫిల్టర్ కాఫీ అయినా, ఇన్‌స్టంట్ కాఫీ అయినా ప్రభావం దాదాపు ఒకేలా ఉండొచ్చు. అయితే అధికంగా కాఫీ తాగితే జీర్ణ సమస్యలు, నిద్రలేమి, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

## వేసవిలో కర్బూజతో ఎన్నో లాభాలు.. తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు



వేసవిలో భానుడు భగభగమంటున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండటంతో శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సమయంలో ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన వరం 'కర్బూజ'(Muskmelon). ఇందులో 95% వరకు నీరు, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, గుండె ఆరోగ్యాన్ని రక్షించడం, బరువు తగ్గడంలో ఇది సహాయపడుతుంది.

### 1.డీహైడ్రేషన్ నుంచి రక్షణ:

ఎండల వల్ల శరీరం త్వరగా నీటిని కోల్పోతుంది. కర్బూజ తినడం, జ్యూస్ చేసుకొని తాగడం వల్ల శరీరానికి అవసరమైన నీరు అంది, రోజంతా ఉత్తేజంగా ఉండటానికి సహాయపడుతుంది.

### 2. రక్తపోటు నియంత్రణ:

కర్బూజలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచడమే కాకుండా, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### 3. జీర్ణక్రియకు మేలు:

ఇందులో పీచు పదార్థం (ఖీఱఎవతీ) ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగించి, జీర్ణ వ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. అసిడిటీ సమస్యతో బాధపడేవారికి ఇది మంచి ఔషధం.

### 4. కంటి చూపు మెరుగుపరుస్తుంది:

కర్బూజలో ఉండే విటమిన్-ూ, బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగుపరచడంలో తోడ్పడతాయి. వయసు రిత్యా వచ్చే కంటి సమస్యను ఇది నివారిస్తుంది.

### 5. చర్మ సౌందర్యం:

ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. ఇది చర్మంపై ముడతలను తగ్గించి, సహజమైన కాంతిని ఇస్తుంది.

### 6. బరువు తగ్గడం:

కర్బూజలో క్యాలరీలు చాలా తక్కువ, కానీ ఫైబర్ ఎక్కువ. ఇది తన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా అనవసరమైన ఆహారం తీసుకోకుండా బరువు తగ్గడానికి సహకరిస్తుంది.

### 7. రోగనిరోధక శక్తి:

## ఇందులో ఉండే విటమిన్ - సి శరీరంలోని తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తుంది




మెట్లు ఎక్కేటప్పుడు గుండె వేగంగా కొట్టుకుంటుందా? కారణాలు ఇవే

మెట్లు ఎక్కేటప్పుడు లేదా కొద్దిదూరం నడిచినప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం చాలా మంది సాధారణమే అనుకుంటారు. కొంతమంది ఇది గుండె సమస్య కావచ్చని అనుకుని చికిత్స కోసం వెళ్తారు. అయితే, ఇది గుండె సమస్యనా, శ్వాసకోశ సమస్యనా లేదా మానసిక ఒత్తిడి కారణమా అనే సందేహం చాలామందికి ఉంటుంది. గుండె స్పందన ఎందుకు పెరుగుతుంది? ఎప్పుడు జాగ్రత్త పడాలి? నిపుణులు ఏమి చెబుతున్నారో చూద్దాం..

ఆరోగ్య నిపుణుల ప్రకారం, మెట్లు ఎక్కేటప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం గుండె సమస్యకు సంకేతం కావచ్చు. గుండెలో ఉన్న రక్తనాళాలు మూసుకుపోతే గుండెకు తగినంత ఆక్సిజన్ అందదు. అప్పుడు గుండె ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. దాంతో గుండె స్పందన వేగంగా పెరుగుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.

### మానసిక ఒత్తిడి

కొన్నిసార్లు ఆందోళన లేదా మానసిక ఒత్తిడి కూడా గుండె స్పందన వేగంగా పెరగడానికి కారణం అవుతుంది. ఉదాహరణకు, ఎక్కడికైనా వెళ్లే ముందు భయం ఉండటం, ఆఫీస్ మీటింగ్ ముందు టెన్షన్ పడటం లేదా ఏదైనా విషయంపై ఎక్కువగా ఆందోళన పడటం వల్ల కూడా గుండె వేగంగా కొట్టుకోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో మానసిక వైద్యులను సంప్రదించడం మంచిది.

### హిమోగ్లోబిన్ తక్కువ ఉండటం

కొన్ని సందర్భాల్లో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం (రక్తహీనత) వల్ల కూడా గుండె స్పందన పెరగవచ్చు. అదేవిధంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నప్పుడు కూడా గుండె వేగంగా కొట్టుకోవడం జరుగుతుంది. ఈ సమస్యలు ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

### జాగ్రత్తలు

ఈ సమస్యలను తగ్గించుకోవాలంటే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం అవసరం.ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్ లేదా వ్యాయామం చేయాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఈ అలవాట్లు పాటిస్తే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం



హైదరాబాద్, మార్చి 16 దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షిల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్టె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుం టున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్ల)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్ధకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

# హార్మూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు

**ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా**

**సంయమనం పాటించాలన్న జపాన్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16 : హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్ధనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్ధనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మేరిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది. ఇతర ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినట్టు తెలిపింది. అమెరికాతో మరిన్ని చర్చల తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తామని దక్షిణ కొరియా పేర్కొంది. సమగ్ర సమీక్ష తరువాత ఈ విషయంలో ముందడుగు వేస్తామని వెల్లడించింది.

బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్టు తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశంలో మరోసారి ఈ విషయమై చర్చిస్తామని అన్నారు.హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపించాలని పలు దేశాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం అభ్యర్థించిన విషయం తెలిసిందే. తమ పరిధిలోని ప్రాంతాన్ని ఆయా దేశాలు రక్షించుకోవాలని అన్నారు. ఇంధన అవసరాల కోసం హోర్ముజ్ జలసంధిపై అమెరికా అంతగా ఆధారపడలేదని అన్నారు. ఇతర దేశాలకే ఆ అవసరం ఎక్కువని కామెంట్ చేశారు. ఈ సందర్భంగా చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చైనా దిగుమతుల్లో అధిక శాతం హోర్ముజ్ మీదుగానే వెళుతున్నాయని అన్నారు. అయితే, హోర్ముజ్ జలసంధిని తెరిపించే ప్రయత్నాల్లో చైనా భాగం అవుతుందా? లేదా? అనే విషయంపై ఆయన స్పందించేందుకు నిరాకరించారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి**

**రైతులతో కలసి కలెక్టరేట్ వద్ద ధర్నా**

జగిత్యాల,మార్చి16 అన్నదాతల సమస్యలను పట్టించుకోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆగ్రహించారు. రైతుల పంటకు తగిన ధర దక్కకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మొక్కజొన్నను మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణంలో రైతులు సోమవారంపెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జీవన్‌రెడ్డి నాయకత్వం వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మొక్కజొన్న రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలపడానికి కలెక్టరేట్‌కు తరలివచ్చారు. రైతుల చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ తమ ఆందోళన వ్యక్తం చేశారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడారు. మొక్కజొన్న పంటకు తగిన ధర ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రైతులు పంట పండించి మార్కెట్‌కు తీసుకువస్తే ప్రభుత్వం సరైన విధంగా కొనుగోళ్లు చేయడం లేదన్ని ÷ర్ అయ్యారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్కెట్లో ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుంచి మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో మంచి వ్యవస్థ ఉండేదని జీవన్‌రెడ్డి ప్రస్తావించారు. మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేసేవారని గుర్తుచేశారు. అలాగే గత పదేళ్లలో కూడా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరిగినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ సర్కార్‌లో ప్రస్తుతం ఆ విధానం సరిగా అమలు కావట్లేదని విమర్శించారు. ప్రభుత్వం మళ్లీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభిస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు జరుగుతుందని జీవన్‌రెడ్డి తెలిపారు. అయితే ఈసారి పంటకు సరైన ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పంటను పండించడానికి రైతులు ఎరువులు, విత్తనాలు, నీటి ఖర్చుల కోసం అప్పులు చేసి సాగు చేస్తారని, కానీ మార్కెట్లో ధరలు తక్కువగా ఉండటంతో వారికి పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు తమ పంటను నిల్వ చేయలేక తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. పండించిన పంటకు కనీస ధర లభించకపోతే రైతన్నలు ఆర్థికంగా కుంగిపోతారని తెలిపారు. అన్నదాతల పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్

- ఖతార్ నుంచి గ్యాస్‌తో వచ్చిన నౌక
- భారత్‌కు దక్కనున్న భారీ ఊరట




ముంద్రా,ఫిబ్రవరి 16 మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ భారత్‌కు ఊరటనిచ్చే వార్త అందింది. ఖతార్ నుండి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన భారీ ట్యాంకర్ 'శివాలిక్', సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరాన్, అమెరికా మధ్య ఘర్షణల కారణంగా ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూసివేత ముప్పు పొంచి ఉంది. ఇరాన్ ఈ మార్గాన్ని అడ్డుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో, గల్ఫ్ దేశాల నుండి భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోతుందేమోనన్న ఆందోళన నెలకొంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'శివాలిక్' నౌక సురక్షితంగా ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకోవడం భారత ఇంధన భద్రతకు సానుకూల సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. శివాలిక్ ఎల్‌పిజి ట్యాంకర్ ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ నుండి వేల టన్నుల ఎల్‌పీజీని మోసుకొచ్చింది. ఉద్రిక్తతల దృష్ట్యా భారత నావికాదళం గల్ఫ్ ప్రాంతంలో నిఘాను పెంచిన సంగతి తెలిసిందే. భారతీయ నౌకల ప్రయాణాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతాపరమైన భరోసా కల్పిస్తోంది. గుజరాత్‌లోని అదానీ ముంద్రా పోర్టులో ఈ గ్యాస్ అన్-లోడింగ్ పక్రియ ప్రారంభమైంది. ఇది దేశీయ గ్యాస్ అవసరాలకు ఎంతో కీలకం. ప్రపంచవ్యాప్తంగా రవాణా అయ్యే చమురులో సుమారు 20 శాతం ఈ జలసంధి ద్వారానే సాగుతుంది. ఇరాన్-అమెరికా యుద్ధం వల్ల ఈ మార్గం మూసుకుపోతే అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు అంతర్జాతీయ షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గంలో ప్రయాణాన్ని నిలిపివేయగా, భారత్ మాత్రం తన వ్యూహాత్మక సంబంధాల ద్వారా సరఫరాను కొనసాగిస్తోంది.

## ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

- దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడి
- ఇంధన ట్యాంకర్ వద్ద చెలరేగిన మంటలు

టెహ్రాన్,ఫిబ్రవరి 16 ఇరాన్ తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్.. డ్రోన్ దాడుల ను తీవ్రతరం చేసింది. తన పొరుగుదేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. సోమవారం తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ దాడులు చేసింది. ఈ సందర్భంగా ఒక డ్రోన్ ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి. దాంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయాన్ని మూసివేసినట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీస్ జారీ చేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదిం చాలని ప్రయాణికులకు సూచనచేశారు. అంతేగాక పలు విమానాలను అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ఇంధన ట్యాంక్‌కు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బం ది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీపంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదే శాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాల వద్ద భద్రత పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు.

## గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

### తైవాన్ దిశగా యుద్ధనౌకలు, విమానాల మొహరింపు

తైపీ,ఫిబ్రవరి 16 గల్ఫ్ యుద్ధంతో అంతా అటువైపు దృష్టి పెట్టగా చైనా మరోమారు తైవాన్‌పై దృష్టి సారించింది. గత రెండు వారాలుగా కొంత నిశ్శబ్దంగా ఉన్న చైనా సైన్యం.. మళ్ళీ తైవాన్ సరిహద్దుల్లో తన ప్రాబల్యాన్ని చాటుకోవడం మొదలుపెట్టింది. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత 24 గంటల్లో భారీ సంఖ్యలో , నౌకలు చైనా యుద్ధ విమానాలు తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. కాగా, ఫిబ్రవరి 27 నుండి మార్చి 13 వరకు తైవాన్ సరిహద్దుల్లోకి చైనా యుద్ధ విమానాల రాక గణనీయంగా తగ్గింది. సాధారణంగా ప్రతిరోజూ పదుల సంఖ్యలో విమానాలను పంపే చైనా, ఈ 16 రోజుల కాలంలో కేవలం 7 విమానాలను మాత్రమే పంపింది. అయితే, ఈ ఆకస్మిక విరామానికి కారణమేంటో రక్షణ నిపుణులకు సైతం అంతుచిక్కలేదు. కానీ, ఆదివారంనుండి చైనా మళ్ళీ తన దూకుడును పెంచింది. తైవాన్ చుట్టూ సుమారు 26 చైనా సైనిక విమానాలను గుర్తించారు. వీటిలో 16 విమానాలు తైవాన్ నైరుతి ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ లోకి ప్రవేశించాయి. విమానాలతో పాటు 7 చైనా యుద్ధ నౌకలు కూడా తైవాన్ సముద్ర తీరానికి సమీపంలో చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి 25న 30 విమానాలు వచ్చిన తర్వాత, మళ్ళీ ఈ స్థాయిలో విమానాలు రావడం ఇదే తొలిసారి. ఇలాఉండగా, మార్చి 31న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఇక, చైనా విమానాలు లేని సమయంలో కూడా వారి యుద్ధ నౌకలు సముద్రంలోనే ఉన్నాయని తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ స్పష్టం చేశారు. చైనా నుండి ముప్పు ఏమాత్రం తగ్గలేదని.. తాము నిరంతరం అప్రమత్తంగానే ఉన్నామని ఆయన పేర్కొన్నారు.


## పెళ్లికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

**ఎర్రగడ్డలో పట్టపగలే ఇంట్లో దోపిడీ**

హైదరాబాద్,మార్చి16 సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగడ్డ ప్రేమ్ నగర్‌లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి దొంగలు ఇంటిని గుల్లచేశారు. సోమనాథ్ నాయక్ అనే వ్యక్తి ఇంట్లో 14 తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సనత్ నగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో ఆధారాలు సేకరించారు. పోలీసులు నాలుగు ప్రత్యేక టీములుగా ఏర్పడి, ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. చోరీ ఎలా జరిగింది? ఎవరెవరు ఉన్నారు? దొంగతనం చేసిన వస్తువులను ఎక్కడికి తీసుకెళ్లారు అనే విషయాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# లివింగ్ స్టోన్ బెంచ్‌కే పరిమితం కానున్నాడా?

ఆడింది 13 సీజన్లు.. ఓ సారి ఛాంపియన్.. రెండు సార్లు రన్నరప్.. నాలుగు సార్లు ప్లే ఆఫ్స్.. ఇంకో మూడు సార్లు ఆరో స్థానం.. మరో మూడు సార్లు అట్టడుగు స్థానం.. ఐపీఎల్‌లోకి లేటుగా ఎంట్రీ ఇచ్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్థానమిది.! చూస్తుండగానే పాయింట్ల పట్టికలో పైకెళ్లడం.. చడీచప్పుడు లేకుండా ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లడం ఆరెంజ్ ఆర్మీకి వెన్నతో పెట్టిన విద్య.! జట్టును నడిపించేది ఎవరైనా పెర్ఫామెన్స్‌లో ఏమాత్రం తేడా ఉండదు.! టీమ్ బ్యాలెన్స్‌లో మార్పు కనిపించదు. రెండు వైపులా పదునున్న కత్తిలా ఇటు బ్యాటింగ్ అటు బౌలింగ్‌లో ఇరగదీసి ప్రత్యర్థి తలవంచడం సన్‌రైజర్స్ స్టైల్.. దాంతో ధనాధన్ లీగ్‌లో నిలకడకు మారుపేరుగా నిలిచిన సన్‌రైజర్స్.. నయా సీజన్‌లోనూ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. విధ్వంసకర బ్యాటింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆరెంజ్ ఆర్మీ గతేడాది తీవ్రంగా నిరాశపర్చింది. మరీ ఈసారి ఆరెంజ్ ఆర్మీ తమ సత్తా చూపిస్తుందా? 10 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించుతుందా.. మరోసారి ఛాంపియన్‌గా నిలుస్తుందా?అనేది చూడాలి.! ఐపీఎల్ 2026 మినీ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 10 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అయితే ఇందులో 9 మంది అనామక ఆటగాళ్లే కావడంతో ఆ జట్టు అభిమానులు కాస్త నిరాశకు గురయ్యారు. కానీ జట్టుకు బలహీనంగా





మారిన బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డిలతో సన్‌రైజర్స్ బ్యాటింగ్ లైనప్ భీకరంగా ఉంది. ప్యాట్ కమిన్స్ సారథ్యం జట్టుకు కలిసొచ్చే అంశం. శివాంగ్ కుమార్, జీషన్ అన్సారీ, క్రెయిన్స్ ఫులెట్రాలతో స్పిన్ బలం కూడా ఉంది.ప్యాట్ కెప్టెన్సీ గాయంతో ఇబ్బంది పడటం. అతను పాల్గొనడటంపై సందేహాలు ఉండటం. టాపార్డర్ విఫలమైతే రాణించే బ్యాటర్ ఎవరా? అనేది తెలియకపోవడం. మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేయగల ప్రధాన పేసర్ ఎవరా? అనేది తెలియకపోవడం, గుర్తింపు పొందిన స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకపోవడం ూ=ు బలహీనతలుగా ఉన్నాయి.ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఓపెనింగ్ చేయనుండగా.. ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అనికేత్ వర్మ మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేయనున్నారు. పంజాబ్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ సలీల్ అరోరాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించే ఛాన్స్ ఉంది. లేదంటే అనికేత్ వర్మకు బ్యాకప్‌గా ఉపయోగించుకోవచ్చు. భారీ సిక్స్‌లు బాదడం అతని ప్రత్యేకత. రూ.13 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన లివింగ్ స్టోన్ బెంచ్‌కే పరిమితం కావచ్చు.అతని స్థానంలో నాలుగో ఓవర్‌సీస్ ప్లేయర్‌గా ఇషాన్ మలింగా, జాక్ ఎడ్వర్డ్స్‌లో ఒకరికి చోటు దక్కుతుంది. స్పిన్ ఆల్‌రౌండర్ శివాంగ్ కుమార్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు ఉన్నాయి. చైనామన్ బౌలర్ అయిన అతను కీలకం కానున్నాడు. పేసర్లుగా కమిన్స్, హర్షల్ పటేల్‌తో పాటు అనామక పేసర్ ప్రఫుల్ హింగేకు అవకాశం దక్కనుంది.

### సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా)

ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, శివాంగ్ కుమార్, హర్షల్ పటేల్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీ/క్రెయిన్స్ ఫులెట్రా, ప్రఫుల్ హింగే/జయదేవ్ ఉనాద్కత్, జాక్ ఎడ్వర్డ్స్/ఇషాన్ మలింగా/లియామ్ లివింగ్ స్టోన్

# సంజూ శాంసన్ అత్యంత ప్రమాదకరమైన ఆటగాడు

**టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడి**



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ 2026 ు20 ప్రపంచకప్‌లో టీమిండియాకు అత్యంత ప్రమాదకరమైన ఆటగాడిగా ఓపెనర్ సంజూ శాంసన్‌ను అభివర్ణించారు. సంజూ శాంసన్ తనదైన రోజున పవర్ ప్లేలో ప్రత్యర్థి జట్ల నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలడని గంభీర్ అన్నాడు. ఇండియా మూడోసారి ు20 ప్రపంచకప్ నెగ్గడంలో సంజు కీలక పాత్ర పోషించాడని, అతని బ్యాట్ పవర్ పట్ల తమకు ఎప్పుడూ అనుమానం లేదని గంభీర్ ప్రశంసలు కురిపించాడు. తొలి ఆరు ఓవర్లలోనే జట్టుని గెలిపించే సత్తా సంజుకు ఉందని గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. వరల్డ్ కప్ తుది జట్టులో ముగ్గురు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నప్పటికీ, కేవలం కాంబినేషన్ మార్చడం కోసం కాకుండా జట్టులో మరింత దూకుడు పెంచేందుకే శాంసన్‌ను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. గత ఏడాదిన్నర కాలంగా జట్టులో వీలైనంత దూకుడుగా ఆడాలనే సిద్ధాంతంతో ఉన్నామని గంభీర్ పేర్కొన్నారు. అందుకే ఆఫ్ స్పిన్నర్‌కు కౌంటర్ ఇచ్చేందుకు కాకుండా, టాప్ ఆర్డర్ పవర్ పెంచేందుకు, పవర్ ప్లేలో మరింత దూకుడుగా ఆడేందుకే సంజును ఓపెనర్‌గా దింపామన్నారు. ఒక్కొక్కసారి సంజు జోరు మొదలైతే, ఆరు ఓవర్లలోనే మ్యాచ్‌ను నిలబెట్టగలడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సంజు మెరుపు బ్యాటింగ్ శైలిపై తమకు ఎలాంటి సందేహాలు లేవని, అతను ఏం చేయగలడో తమకు బాగా తెలుసని గంభీర్ తెలిపారు. టాప్ ఆర్డర్‌లో చెలరేగిపోయే మరో బ్యాటర్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో నాకౌట్ సమయంలో శాంసన్‌ను తీసుకొచ్చామని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలు ఢిల్లీలోని ఐసీసీ వార్షిక అవార్డుల వేడుక కార్యక్రమంలో గౌతమ్ గంభీర్ చెప్పకొచ్చాడు. ప్రస్తుతం ఇవి వైరల్‌గా మారాయి.

# క్రికెట్‌ని వీడియో గేమ్‌లా ఆడుతున్నాడు

**వైభవ్ సూర్యవంశీపై సంజూ ఫన్నీ సెటైర్**

తన విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్స్‌కి చుక్కలు చూపిస్తున్న వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటీవల జరిగిన ఖ-19 ప్రపంచ కప్‌లో తన మార్క్ బ్యాటింగ్‌తో భారత్ కప్ గెలిపించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇకపోతే తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో సంజు శాంసన్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. ఐపీఎల్ అరంగేట్రానికి ముందు రాహుల్ ద్రావిడ్‌తో జరిగిన సంభాషణను గుర్తు చేశాడు. మ్యాచ్‌కు ముందు రాహుల్



వైభవ్‌ని గదికి పిలిచి ఈరోజు నీ గేమ్ ప్లాన్ ఏంటి అని




అడగగా.. "సర్.. ఏం ప్రత్యేక ప్లాన్ లేదు. నా ఆటనే ఆడతానని.. మొదటి బంతి నా జోన్‌లో వస్తే గాల్లోకి పంపేస్తానని చెప్పాడని.. చివరకు అదే చేసి చూపించాడన్నాడు. ఆ మాటలు చెప్పినట్టుగానే వైభవ్ గ్రౌండ్‌లో ఆడాడని.. అతను క్రికెట్ ఆడుతున్న విధానం "ఒక వీడియో గేమ్" లాగా ఉంటుందని సంజు శాంసన్ అన్నాడు.

# ఈసారి కూడా చెన్నై సూపర్‌కింగ్స్ ట్రోఫీ గెలవదు

**భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు**



ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీ ఇటీవలే ఘనంగా ముగిసింది. వరుసగా రెండోసారి భారత జట్టు విశ్వవిజేతగా నిలిచింది. ఇప్పుడు మరోసారి క్రికెట్ అభిమానులను రంజింపజేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ సిద్ధమవుతుంది. ఈ ఐపీఎల్ 19వ సీజన్ మార్చి 28న అట్టహాసంగా ప్రారంభం కానుంది. అయితే ఈ టోర్నీ ప్రారంభం ముందే మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి కూడా కప్ గెలిచే సూచనలు లేవని వెల్లడించాడు. ఇంతకీ అతనెవరో తెలుసా? మార్చి 28న ప్రారంభం కానున్న ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. గత సీజన్‌లో విన్నర్‌గా నిలిచిన ఆర్సీబీ జట్టు మరోసారి తమ సత్తా చాటాలని కృషి చేస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు చేశాడు. మహేంద్ర సింగ్ ధోనీ ఉన్నా ఈసారి కూడా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్లేఆఫ్స్ చేరడం కష్టమని అభిప్రాయపడ్డాడు. అయితే ఈ క్రమంలో ఈసారి ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆకాష్ చోప్రా వెల్లడించాడు. అయితే ఏ జట్టు ఈసారి విన్నర్‌గా నిలవబోతుందనే ప్రశ్నకు ఆకాష్ చోప్రా ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. ఏ జట్టు గెలుస్తుందో తనకు తెలియదని అంటున్నారు. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ట్రోఫీ గెలుచుకోవచ్చని అన్నాడు. తన అభిప్రాయం అదే అని చెప్పుకొచ్చాడు. అయితే ఈ సీజన్‌లో సంజూ శాంసన్ అత్యధిక రన్స్ రాబట్టి ఆరెంజ్ క్యాప్ దక్కించుకుంటాడని.. అలాగే జస్‌ప్రీత్ బుమ్రా అత్యధిక వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకుంటాడని ధీమా వ్యక్తం చేశాడు. 2025లో జరిగిన ఐపీఎల్ సీజన్‌లో సీఎస్‌కే జట్టు పరమచెత్తగా ఆడింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో 10 ఓడిపోయి నిష్క్రమించిన మొదటి జట్టుగా నిలిచింది. అయితే ఈసారి జట్టులోకి సంజూ శాంసన్ రాకతో ఏమైనా స్పెషల్‌గా జరిగే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అయితే ఈ సీజన్‌తో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ.. క్రికెట్‌కు పూర్తిగా రిటైర్మెంట్ ప్రకటించనున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ...మాతృభూమిగా మార్పు

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం.

# గేల్ ఆల్‌టైమ్ రికార్డు బద్ధలు కొడతా

**రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ**



క్రికెట్ ప్రపంచంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే మార్మోగిపోతుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో అత్యంత పిన్న వయస్కుడిగా ఐపీఎల్ లోకి అడుగుపెట్టిన ఈ బీహార్ బుడ్డోడు, ఇప్పటికే తన విధ్వంసకర బ్యాటింగ్ తో అందరి దృష్టిని ఆకర్షించాడు. తాజాగా బీసీసీఐ నిర్వహించిన నమన్ అవార్డ్స్ వేడుకలో వైభవ్ సూర్యవంశీ ఒక సంచలన ప్రకటన చేశాడు. ఐపీఎల్ లో 13 ఏళ్లుగా ఎవరికీ సాధ్యం కాని క్రిస్ గేల్ 175 పరుగుల రికార్డును తాను ఈ ఐపీఎల్ 2026 సీజన్ లో బద్ధలు కొడతానని ధీమా వ్యక్తం చేశాడు. గత ఏడాది ఐపీఎల్ 2025లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి అందరినీ ఆశ్చర్యపరిచిన వైభవ్ సూర్యవంశీ, అదే ఊపును 2026 అండర్-19 వరల్డ్ కప్ లోనూ కొనసాగించాడు. ఇంగ్లాండ్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 80 బంతుల్లోనే 175 పరుగులు చేసి భారత్ కు ఆరోసారి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు అదే మ్యాజిక్ ను ఐపీఎల్ స్టేజ్ పై రిపీట్ చేయాలని వైభవ్ భావిస్తున్నాడు. ఆరు సిక్సర్లు కొట్టడం లేదా ఫాస్టెస్ట్ సెంచరీ చేయడం కంటే, గేల్ నెలకొల్పిన అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును అధిగమించడమే తన ప్రధాన లక్ష్యమని ఈ యువ సెన్సేషన్ స్పష్టం చేశాడు. వైభవ్ సూర్యవంశీ తన ఖాతాలో ఇప్పటికే అనేక అరుదైన రికార్డులను వేసుకున్నాడు. ఐపీఎల్ లో సెంచరీ బాదిన అతి పిన్న వయస్కుడిగా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ చేసిన యువకుడిగా అతను చరిత్ర సృష్టించాడు. 2013లో పూణే వారియర్స్ పై క్రిస్ గేల్ చిన్నస్వామి స్టేడియంలో చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయలేకపోయారు. కానీ, వైభవ్ క్రీజులో ఉంటే ఆ రికార్డు ప్రమాదంలో ఉన్నట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజస్థాన్ రాయల్స్ తరపున మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్ లో వైభవ్ తన ఐపీఎల్ 2026 ప్రయాణాన్ని ప్రారంభించనున్నాడు.

# హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి అవుట్!?




ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి మరికొద్ది రోజులే సమయం ఉన్న వేళ, కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి దాదాపుగా తప్పుకున్నట్లే కనిపిస్తోంది. ఇటీవల జరిగిన బీసీసీఐ నమన్ అవార్డ్స్ 2026 వేడుకలో హర్షిత్ కనిపించిన తీరు క్రికెట్ అభిమానులను కలిచివేసింది. అతను నడవలేక రెండు కర్రల సాయంతో వేదిక వద్దకు రావడం అందరినీ ఆందోళనకు గురిచేసింది. గత సీజన్ ఛాంపియన్ కేకేఆర్ జట్టులో కీలక పాత్ర పోషించిన ఈ యువ బౌలర్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటుగా మారనుంది. హర్షిత్ రాణాకు మోకాలికి తీవ్రమైన గాయం కావడమే దీనికి కారణం. 2026 టీ20 వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. ఈ గాయం కారణంగానే అతను వరల్డ్ కప్ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది, అతని స్థానంలో మొహమ్మద్ సిరాజ్ జట్టులోకి వచ్చాడు. ఫిబ్రవరి 9, 2026న ముంబైలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో హర్షిత్ కు మోకాలి శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం అతను కోలుకుంటున్నప్పటికీ, మైదానంలోకి దిగడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని వైద్యులు స్పష్టం చేశారు. ఐపీఎల్ మార్చి 28 నుంచే ప్రారంభం కానుండటంతో అతను ఆడటం అసాధ్యమని తెలుస్తోంది. బీసీసీఐ వార్షిక అవార్డుల వేడుకలో హర్షిత్ రాణాకు బెస్ట్ ఇంటర్నేషనల్ డెబ్యూ (పురుషుల విభాగం) అవార్డు లభించింది. అయితే, అతను స్టేజ్ ఎక్కి అవార్డు తీసుకునే స్థితిలో కూడా లేకపోవడంతో, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధూమల్ స్వయంగా కిందకు దిగివచ్చి హర్షిత్ కు అవార్డును అందజేశారు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు గెట్ వెల్ సూన్ హర్షిత్ అంటూ మెసేజ్ లు పెడుతున్నారు. కేకేఆర్ తరపున డెత్ ఓవర్లలో పొదుపుగా బౌలింగ్ చేస్తూ వికెట్లు తీసే హర్షిత్ లేకపోవడం శ్రేయస్ అయ్యర్ సేనకు పెద్ద తలనొప్పిగా మారింది.గత 2024 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ఛాంపియన్ గా నిలవడంలో హర్షిత్ రాణా కీలక పాత్ర పోషించాడు. అతని అగ్రెసివ్ బౌలింగ్, వికెట్లు తీసే నైపుణ్యం జట్టుకు వెన్నెముకగా నిలిచాయి. ఇప్పుడు అతను దూరం కావడంతో అతని స్థానాన్ని భర్తీ చేసే మరో ఫాస్ట్ బౌలర్ కోసం కేకేఆర్ మేనేజ్మెంట్ వెతుకులాట ప్రారంభించింది. మరోవైపు, గాయం తీవ్రత దృష్ట్యా అతను టీమిండియా భవిష్యత్తు సిరీస్ లకు కూడా అందుబాటులో ఉంటాడా లేదా అన్నది సందేహంగా మారింది.

# ఉస్తాద్‌లో..తొలిప్రేమ నాటి పాట రీమిక్స్



పవన్ కల్యాణ్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ మూవీ తొలిప్రేమ. ఈ సినిమాలోని ప్రతీ సీన్ కూడా మూవీ లవర్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక పాటలైతే సూపర్ హిట్ ఆల్బమ్స్‌లో ఒకటిగా నిలిచిపోతాయి. ఇప్పటికీ మ్యూజిక్ లవర్స్ ఈ సాంగ్స్‌ను చాలా ఫ్రెష్‌గా తెగ ఎంజాయ్ చేస్తుంటారు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మార్చి 19న ఉగాది కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని తెలిసిందే. ఉస్తాద్ భగత్ సింగ్‌లో మళ్లీ తొలి ప్రేమలోని ఈ మనసే సాంగ్‌ను రీక్రియేట్ చేసినట్టు పవన్ కల్యాణ్ అభిమానులకు సర్‌ప్రైజ్ అప్‌డేట్ అందించాడు. ఈ సాంగ్ పవన్ కల్యాణ్, శ్రీలీలపై ఉండబోతుండగా.. అభిమానులు, మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తుంది ఉస్తాద్ భగత్ సింగ్‌గా మాస్ అప్పీల్‌లో కనిపించబోయే పవన్ కల్యాణ్.. మరోసారి తొలిప్రేమలో లవర్‌బాయ్‌లా ఎలా కనిపిస్తాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు అభిమానులు. ఇక రీక్రియేట్ చేయబోతున్న పాటలో శ్రీలీల తొలిప్రేమ హీరోయిన్ కీర్తిరెడ్డిని మరిచిపోయేలా చేస్తుందో లేదో చూడాలి.

టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రంలో రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. పార్థిబన్ విలన్‌గా నటిస్తుండగా.. గౌతమి, కేఎస్ రవికుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాద్ పాటలు కంపోజ్ చేస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ఎస్ థమన్ చేస్తున్నాడు.

# అట్టహాసంగా ఉస్తాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్

## ప్రత్యేకమైన టీ షర్ట్‌తో హరీష్ శకర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్ లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక అభిమానుల మధ్య సందడిగా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో సినిమా విశేషాలతో పాటు దర్శకుడు హరీష్ శంకర్ ధరించిన ఒక ప్రత్యేకమైన షర్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. హరీష్ శంకర్ ధరించిన నల్లటి షర్ట్ కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, పవన్ కళ్యాణ్‌పై ఆయనకున్న అభిమానాన్ని ప్రతిబింబించింది. ఆ షర్ట్‌పై పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన ఐకానిక్ మేనరిజమ్స్‌తో పాటు 'గబ్బర్ సింగ్', 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలకు సంబంధించిన మాస్ పోస్టర్లు కళాత్మకంగా ముద్రించబడ్డాయి. ముఖ్యంగా షర్ట్ వెనుక భాగంలో పవన్ కళ్యాణ్ ఫోటోతో పాటు ఆయన సినిమాల్లోని పవర్‌ఫుల్ డైలాగులను గుర్తు చేసే గ్రాఫిక్స్ ఉండటం అభిమానులను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేకమైన షర్ట్ చూసిన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా స్పందిస్తున్నారు. హరీష్ శంకర్ తన స్టైల్‌తో పవర్ స్టార్ మాస్ మేనియాను కొత్తగా చూపించారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ షర్ట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఈ వేడుకలో తనదైన సింప్లిసిటీతో అభిమానుల మనసు గెలుచుకున్నారు. భారీ అంచనాలు ఉన్న సినిమా కార్యక్రమం అయినప్పటికీ, ఆయన చాలా సాధారణంగా వైట్ కుర్తా ధరించి ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా అభిమానులపై ఆయన చూపించే ఆత్మీయత మరోసారి అందరినీ ఆకట్టుకుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.




# ఆస్కార్ అవార్డుల వేడుకల్లో అరుదైన సంఘటన



ఆస్కార్ అవార్డును సమానంగా గెలుచుకున్న రెండు సినిమాలు అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ చోటు చేసుకుంది. దాదాపు 14 ఏళ్ల తర్వాత ఒకే విభాగంలో రెండు సినిమాలు సమానంగా నిలిచి ఆస్కార్ అవార్డును గెలుచుకున్నాయి. దీంతో డాల్బీ థియేటర్‌లో జరిగిన వేడుకలో ఈ సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం' కేటగిరీలో 'ది సింగర్స్' మరియు 'టు పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా' చిత్రాలు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ అవార్డును ప్రకటించడానికి ప్రజెంటర్ కుమాయిల్ నంజియాని స్టేజ్‌పైకి వచ్చారు. అయితే ఎన్వలప్ తెరిచిన తర్వాత కొద్దిసేపు ఏమీ చెప్పకుండా ఉండడంతో అక్కడున్న వారందరూ ఆశ్చర్యపోయారు. కొద్దిసేపటి తర్వాత ఆయన ఈ కేటగిరీ టై అయిందని, ఇద్దరు విజేతలు అవార్డును గెలుచుకున్నారని ప్రకటించారు. దీంతో డాల్బీ థియేటర్ మొత్తం చప్పట్లతో మార్మోగిపోయింది. ఆస్కార్ చరిత్రలో ఇలా ఒకే విభాగంలో ఇద్దరు విజేతలు రావడం ఇది ఏడోసారి కావడం విశేషం. అంతేకాకుండా 2012 తర్వాత మళ్లీ ఈ తరహా టై నమోదు కావడం ఇదే మొదటిసారి. అవార్డు ప్రకటించిన తర్వాత కుమాయిల్ నంజియాని సరదాగా స్పందిస్తూ, షార్ట్ ఫిలిం అవార్డు ఇవ్వడానికి ఇప్పుడు రెట్టింపు సమయం పడుతుంది అని చెప్పడంతో అక్కడ నవ్వులు పూశాయి.

ఆస్కార్ చరిత్రలో టై అయిన సందర్భాలు

1932 ఉత్తమ నటుడు (వాలెస్ బీరీ, ఫ్రెడ్రిక్ మార్చ్)

1949 బెస్ట్ డాక్యుమెంటరీ (ఏ ఛాన్స్ టు లివ్, సో మచ్ ఫర్ సో లిటిల్)

1968 ఉత్తమ నటి (కేథరిన్ హెప్బర్న్, బార్బరా స్ట్రీస్రాండ్)

1986 బెస్ట్ ఫీచర్ డాక్యుమెంటరీ (ఆర్టీ షా: టైమ్ ఈజ్ ఆల్ యూ హేవ్ గాట్, డౌన్ అండ్ అవుట్ ఇన్ అమెరికా)

1994 బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం (ఫ్రాంక్ కాఫ్కాస్ ఇట్స్ ఏ వండర్ ఫుల్ లైఫ్, ట్రెవర్)

2012 ఉత్తమ సౌండ్ ఎడిటింగ్ (స్కైఫాల్, జీరో డార్క్ థర్టీ)

2026 బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం (ది సింగర్స్, టు పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా)మొత్తానికి ఆస్కార్ 2026 వేడుకల్లో జరిగిన ఈ అరుదైన సంఘటన ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చింది. ఒకే కేటగిరీలో రెండు సినిమాలు విజేతలుగా నిలవడం సినీ ప్రపంచంలో అరుదైన ఘట్టంగా నిలిచింది.




# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్






- ఆస్కార్‌లు పండించిన మూవీ
- ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం

కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హోన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.

# టిక్కెట్ రేట్లపై పవన్ కామెంట్స్

## 18శాతం ప్రభుత్వానికే పోతుంది

ఉస్తాద్ భగత్ సింగ్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో, పవన్ కళ్యాణ్ టికెట్ రేట్ల పెంపుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'సినిమాని తెలుగు ప్రేక్షకుల నుంచి గానీ, భారతదేశం నుంచి గానీ దూరం చేయలేము. ఎంటర్‌టైనెంట్ ఈజ్ ద సోల్ ఆఫ్ దిస్ నేషన్. అది మన సంస్కృతులకు మూలం. అందుకని ఈ సినిమాని మన జీవితాల్లో నుంచి తీసేయలేము. అలాగే, నాకు ఎప్పుడూ ఏ హీరో విజయం మీద ఇన్సెక్యూరిటీ ఉండదు. అందరూ బాగుండాలని కోరుకుంటాను.సినిమా ఈజ్ నాట్ ఏ కంపల్సరీ. ఏమన్నా గన్ పాయింట్‌లో పెట్టి మీరు చూడాలి అనుకోము కదా. మనకు ఛాయిస్ ఉంది, ఈ రోజున అమెజాన్ కావచ్చు, మల్టిపుల్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ ఉన్నాయి. ఫస్ట్ డే వెళ్లి చూడాలనుకోవడంలో, వీళ్లు ఇంత ఖర్చు పెట్టి ఉంటారు కాబట్టి అడుగుతుంటారు. నా సినిమాలకి నేను ఇంకా తక్కువ రేట్లు ఇచ్చుకున్నాను, కానీ మిగతా హీరోల సినిమాలకి నేను ఎక్కువ రేట్లు ఇప్పించాను. టికెట్ రేట్లు పెంచమని నా దగ్గరికి వస్తారు. అసలు నాకు సంబంధం లేదు. నేను ఏదైనా ఉంటే ఒకటే అడుగుతాను.. ఆంధ్రప్రదేశ్‌కి ఏదైనా సినిమాలు వచ్చి మిగతా హీరోలు, నిర్మాతలు వచ్చినప్పుడు నేను ఒకటే అడుగుతాను: 'మీరు ఎవ్వరినీ దేహి అనకండి'.దయచేసి మీరు దేహి అనద్దు. మీరు ఎంత కష్టపడి తీస్తారో నాకు తెలుసు. పైగా మీరు పెంచిన ప్రతి రూపాయిలో 18శాతం జీఎస్టీకి వెళ్తది. వదిలేస్తే ఎవరో బ్లాక్‌లో టికెట్లు అమ్ముకొని మళ్ళీ అది క్యాష్‌గా వెళ్ళిపోద్ది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609